నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప
మంగళవారం 11 మార్చి 2025 : పేజీలు 8

బాలుడిహత్య కేసులో

# సిఐడి విచారణ

సిఐడిఎస్పి చక్రవర్తి నేతృత్వంలో జరిగిన విచారణ

బాలుడి మిస్సింగ్ కేసు నమోదుపై వాచారణ



**రాజుపాళెం,మేజర్‌న్యూస్:** గతంలో హత్య గురైన బాలుడి కేసు విషయంలో నిందితుల్ని తప్పించారన్న దానిపై విజయవాడ సిఐడి ఎస్పీ చక్రవర్తి బృందం విచారణ చేపట్టారు సోమవారం రాజుపాళెం మండలం మిగతా 2పేజీలో

## నాలుగేళ్లయినా

# నో పర్మిషన్..!





జాతీయ రహదారుల భూసేకరణలో జాప్యం

- రూ.2,500 కోట్ల అంచనాతో కడప - రేణిగుంట గ్రీన్ ఫీల్డ్ రహదారి
- 2021 నుంచి లభించని పర్యావరణ అనుమతులు
- 30 కిలోమీటర్లు వన్యప్రాణుల సంచారం
- క్షేత్రస్థాయిలో పర్యటించిన ఎస్ సీ-ఎన్టీడబ్ల్యుఎల్ కమిటీ
- జూన్ నాటికైనా పనులు ప్రారంభించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు
- కేంద్రమంత్రి గడ్కారి దృష్టికి తీసుకెళ్ళిన ముఖ్యమంత్రి చంద్రబాబు

వార్త 2లో

**కడప బ్యూరో, మేజర్‌న్యూస్ :**

జాతీయ రహదారుల భూసేకరణలో తీవ్ర జాప్యం జరుగుతోంది. ఏళ్లు గడుస్తున్న అటవీశాఖ అనుమతులు రాక కీలక రహదారుల నిర్మాణాలు ఆగిపోయాయి. జిల్లా అధికారులు ఎన్ని ప్రయత్నాలు చేసినా కేంద్ర అటవీ, పర్యావరణ శాఖల నుంచి క్లియరెన్స్ లభించడం లేదు. కడప - రేణిగుంట జాతీయ రహదారికి నాలుగేళ్లయిన అనుమతి లభించకపోవడంతో రోడ్డు నిర్మాణం ముందుకు సాగటం లేదు. రూ.2,500 కోట్ల అంచనాతో 130 కిలోమీటర్ల మేర గ్రీన్ ఫీల్డ్ రహదారి నిర్మాణానికి రెండేళ్ల క్రితమే కాంట్రాక్టర్ తో ఒప్పందం జరిగిన పనుల్లో పురోగతి లేదు. దీనిపై జిల్లా ప్రజా ప్రతినిధులు ఇటీవల శాసనమండలిలోనూ ప్రశ్నించారు. నిర్మాణపనుల జాప్యానికి కారణాలు ఏమిటి అని రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని ప్రశ్నించారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అయితే, 2025, జూన్ చివరి నాటికైనా పనులు ప్రారంభించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.

## పెద్దలకు ఒకన్యాయం...

# పేదోళ్లకు ఒక న్యాయం..!

ఇది బద్వేలు రెవెన్యూ డివిజన్ అధికారి లెక్క

మాకు ఎలాంటి నోటీసుఇవ్వకుండా మాభూముల్లో స్ట్రేంచింగ్ కొడతారు

పనులు ఆపకుంటే ఆత్మహత్య చేసుకుంటాం



**కాశినాయన, మేజర్‌న్యూస్:** తాత ముత్తాతల హయాం నుండి పైరు పంటలతో సాగుచేసుకొంటున్న భూముల్లో ఎలాంటి నోటీసులుగాని, నష్టపరిహారం గాని, ప్రత్యన్మాయ భూములుగాని ఇవ్వకుండా దౌర్జన్యంగా మా భూ ముల్లో అడ్డంగా స్ట్రేంచింగ్ తవ్వితే పురుగుల మందు తాగి ఆత్మహత్యలు చేసుకుంటామని రైతులు కుమారి సుబ్బారావు, ఆంబోరు వెంకటసుబ్బయ్య, సుబ్బారావులతో పాటు సుమారు 20 మంది రైతులు ఆందోళనకు దిగారు. బద్వేలు రెవెన్యూ డివిజన్ అధికారిచంద్ర మోహన్ పెద్దోళ్లకు ఒక న్యాయం పేదోళ్లకు మరొక న్యాయం చేస్తూ అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయ పలుకుబడి, దన, కండ, బలం కలిగి ఆక్రమించుకున్నవారిని వదిలి 1975 సంవత్సరంలో బద్వేలు తాలూకా తహశీల్దార్ కాలంలోనే అన్ని రకాల పట్టాలు కలిగిన మా భూముల్లో చెరువు ఆక్రమణ అనేపేరుతో మాభూముల్లో బద్వేలు రెవెన్యూ డివిజన్ అధికారులు స్ట్రేంచింగ్, కొట్టి మాబ్రతుకులపై దెబ్బ కొట్టాలని చూస్తున్నారన్నారు. ఎట్టి పరిస్థితిల్లో ఉపేక్షించేదిలేదని కుమారి సుబ్బారావు, ఆంబోరు వెంకటసుబ్బయ్య, సుబ్బారావులు మండిపడ్డారు.కడపజిల్లా కాశినాయన మండలం కొండ్రాజుపల్లి చెరువు ఆక్రమణల నుండి కాపాడుటకు బద్వేలు ఆర్డీఓ చంద్రమోహన్ సారథ్యంలో చుట్టూ డ్రోన్ సర్వే చేసి హద్దులు వేసిచుట్టూ గత నాలుగు రోజులుగా స్ట్రేంచింగ్ కొట్టిస్తున్నారు. అయితే కొండ్రాజుపల్లి గ్రామానికి చెందిన రైతులు, కుటుంబ సభ్యులు స్ట్రేంచింగ్ పనులను అడ్డు కున్నారు. కాదు,కూడదుఅంటే ఇక్కడే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు. మాకు మిగతా 2పేజీలో

## ప్రారంభమైన శ్రీ లక్ష్మినరసింహా స్వామి బ్రహ్మోత్సవాలు



వార్త 2పేజీలో




హిందువులపై దాడులు చేస్తే

# ఉపేక్షించం

కడపలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

తరలివచ్చిన హిందువులు, హిందు సంస్థలు

జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ కు వినతిపత్రం సమర్పణ

**కడప, మేజర్‌న్యూస్ :**
హిందువులు, హిందు సంస్థలు, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలపై జరుగుతున్న దాడులను అరికట్టి, హిందులపై నమోదైన అక్రమ కేసులను ఎత్తివేయాలని చాగలమర్రి మిగతా 3పేజీలో

## పెద్దలకు ఒకన్యాయం... పేదోళ్లకు ఒక న్యాయం..!



చెరువు నిర్మాణం జరగక మునుపే 1975 సంవత్సరంలో కుమారి సుబ్బారావుకు సర్వేనెంబర్ 320-2లో 5.00 ఎకరాలు, ఆంబోరు వెంకటసుబ్బయ్యకు సర్వే నెంబర్ 323లో 5.00 ఎకరములు,కుమారి సుబ్బారావు కు సర్వే నెంబర్ 318లో 5.00 ఎకరాలు పట్టా ఇచ్చారని, అప్పటి నుండి మేము, మాపిల్లలు సాగు చేసుకొనుచు వచ్చిన ఫలసాయంతో జీవనం సాగిస్తున్నామని చెరువు నిర్మాణంలో మాభూములు కోల్పోలేదన్నారు. అయినా మాకు ప్రభుత్వం నుండి ఎటువంటి నష్టపరిహారం ఇవ్వలేదని, మరొక చోట భూములు కూడా ఇవ్వలేదన్నారు. కానీ బద్వేలు రెవెన్యూ డివిజన్అధికారి చంద్రమోహన్ అధికార పార్టీ నాయకులు చెప్పినట్లు మా భూముల్లో స్టేంచింగ్ కొట్టేందుకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా హడావిడి చేస్తున్నారన్నారు. ప్రస్తుతం మా భూముల్లో అరటి పంట పండ్లు కోత దశలో ఉన్నాయని ఒక్క ఎకరాల్లో 4 లక్షలు విలువ చేసే అరటి పండ్లు ఉంటేవాటినితొక్కించి స్టేంచింగ్ తీస్తారా అంటూ ఆగ్రహంవ్యక్తం చేశారు. మాభూముల్లో పంట అంతా కోశాక సర్వే చేద్దాం, మాకు ఇచ్చిన పట్టా భూములు చూపించి, నష్టపరిహారం చెల్లించి ఆతర్వాత మాట్లాడాలన్నారు. లేకుంటే భార్య పిల్లలతో ఇక్కడే ఆత్మహత్య చేసుకుంటామని పురుగులమందు డబ్బాలతో ఆందోళనకు దిగారు. రెవెన్యూ అధికారులు న్యాయం చేస్తారా? చామంటారా? మీరే తేల్చాలని డిమాండ్ చేశారు. దీనిపై రెవెన్యూఅధికారులు ఏమి చేస్తారో చూద్దాం.

# నాలుగేళ్లయినా.. నో పర్మిషన్ !

జాతీయ రహదారుల అభివృద్ధి, విస్తరణ పై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. రహదారుల నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేసి రవాణా వ్యవస్థను మెరుగుపరచాలని సంకల్పించింది. అందులో భాగంగా కడప జిల్లా మీదుగా జరిగే జాతీయ రహదారుల విస్తరణకు ప్రాధాన్యతనిస్తోంది. అయితే భూ సేకరణ సమస్య ప్రధాన అడ్డంకిగా మారింది. పర్యావరణ, అటవీ శాఖల అనుమతులు లభించడంలో జాప్యం జరుగుతోంది. సకాలంలో అనుమతులు లభించక నిర్మాణ పనులు అర్ధాంతరంగా ఆగిపోతున్నాయి. దీనిపై జిల్లా యంత్రాంగం ఎన్ని పర్యాయలు సమీక్షలు నిర్వహించిన ఫలితం కనిపించడం లేదు. అటవీ శాఖ అనుమతుల కోసం ఎదురు చూడవలసి వస్తోంది. ఇందులో భాగంగా కడప - రేణిగుంట మధ్య 130 కిలోమీటర్ల మేర కొత్త రహదారి నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. కడప, అన్నమయ్య జిల్లాల్లో 110 కిలోమీటర్లు, తిరుపతి జిల్లాలో 20 కిలోమీటర్లు పొడవునా రహదారిని సాధించారు. ఈ మేరకు దాదాపు రూ.2,500 కోట్ల అంచనాతో నిర్మాణం చేపట్టడానికి రెండేళ్ల కిందటే కాంట్రాక్టర్లతో ఒప్పందం జరిగింది. రెండు ప్యాకేజీలకు సంబంధించిన ఒప్పందాలు అనగా, ఎన్ హెచ్ %-% 716 లోని కడప - చిన్న ఓరంపాడు, చిన్న ఓరంపాడు - రేణిగుంట సెక్షన్ల 4 లేన్ల పనులు రెండు ప్యాకేజీలుగా చేపట్టనున్నారు. కానీ అటవీ శాఖ అనుమతులు లభించలేదు. 2021లో ఈ రహదారి ప్రతిపాదించినా నేటికీ అనుమతుల్లో జాప్యం జరుగుతోంది. 30 కిలోమీటర్ల పొడవునా వన్యప్రాణులు సంచరిస్తూ ఉండటం కీలక అడ్డంకిగా మారింది. ఫలితంగానే అటవీ, పర్యావరణ శాఖల నుంచి అనుమతులు లభించటం లేదు. అయితే 2024 డిసెంబర్ 21న వన్యప్రాణుల జాతీయ సంస్థ (ఎస్ సీ-ఎన్బీడబ్ల్యుఎల్) స్థాయి కమిటీ వన్యప్రాణుల అనుమతి ప్రతిపాదనపై 81వ సమావేశంలో చర్చించడమయింది. ఈ చర్చల ప్రకారం, పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పు (ఎంఓఇఎఫ్ సిసి) మంత్రిత్వ శాఖ, నేషనల్ టైగర్ కన్జర్వేటివ్ అథారిటీ (ఎన్టీసిఏ) భారత వన్యప్రాణుల సంస్థ (డబ్ల్యుఐఐ) ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ, యూజర్ ఏజెన్సీ (ఎన్ హెచ్ ఐఐ) ప్రతినిధులతో కూడిన ఒక కమిటీ నియామకం జరిగింది. ఈ కమిటీ కడప - రేణిగుంట ప్రతిపాదిత రహదారిలో వన్య ప్రాణుల పాసేజ్ ప్రణాళికను క్షేత్రస్థాయిలో గత నెల 24, 25న సందర్శించింది. ఈ కమిటీ నివేదిక పైనే పర్యావరణ, అటవీ శాఖ అనుమతులు ఆధారపడి ఉన్నాయి. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం ఎదురుచూస్తోందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఇటీవల శాసనమండలిలో స్పష్టం చేశారు. కడప %-% రేణిగుంట రోడ్డు పూర్తి చేయడానికి మా ప్రభుత్వంలో చిత్తశుద్ధితో కృషి చేస్తోందని తెలిపారు. ఇప్పటికే గుంతల రహిత రోడ్ల మరమ్మతులో భాగంగా రూ. 44 కోట్లు కేటాయించి పనులు పూర్తి చేశామన్నారు. నెల రోజుల్లోపు కడప %-% రేణిగుంట రోడ్డు మరమ్మతు పనులు పూర్తి చేయడానికి కృషి చేస్తున్నాం. ఈ రోడ్డు పూర్తిగా అటవీ అనుమతితో ముడిపడి ఉంది. ఇప్పటికీ 3 -4 సార్లు సంబంధిత అధికారులతో శాఖ పరమైన సమీక్షాలు నిర్వహించడం, ఆ రోడ్డును స్వయంగా సందర్శించడం జరిగిందని మంత్రి తెలిపారు. అటవీ శాఖ అనుమతులపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి, అటవీ అనుమతులు క్లియరెన్స్ కోసం ప్రయత్నిస్తామన్నారు.. త్వరలోనే అన్ని అనుమతులు పూర్తి చేసి, ఈ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయడం జరుగుతుందని మంత్రి సభ్యులకు తెలియజేశారు. కాగా, ఈ రోడ్డు నిర్మాణ పనులను 2025, జూన్ చివరి నాటికైనా ప్రారంభించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఆలోపు జాతీయ వన్యప్రాణుల కమిటీ నుంచి అనుమతులు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

## ప్రారంభమైన శ్రీ లక్ష్మినరసింహా స్వామి బ్రహ్మోత్సవాలు

**పూజా కార్యక్రమంలో - రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి**

**ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి**

**14న కల్యాణోత్సవం, బండలాగుడు పోటీలు, చెక్కభజన పోటీలు..**

**వల్లూరు, మేజర్న్యూస్ :**

మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లె గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసిం హస్వామి బ్రహ్మోత్సవాలు సోమ వారం నుండి ఘనంగా ప్రారంభ మయ్యాయి, ఉదయం ఆలయ వ్యవ స్థాపకులు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి, కమలాపురం శాసనసభ్యుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి దంపతులు నరసింహ స్వామికి అభిషే కాలతో 29వ వార్షిక బ్రహ్మోత్స వాలను ఘనంగా ప్రారంభించారు, సాయంత్రం భగవద్విజ్ఞాపనము, యజమాన సంకల్పము, సభా అనుజ్ఞ, విష్వక్సేనారాధా నము, భగవత్పుణ్యాహము, మహాసంకల్ప ము, ఋత్విగ్వరణము, రక్ష బంధనము, వాస్తుశుద్ధి, యాగశాల ప్రవేశము, అంకు ర్పాణ, తదితర పూజా కార్యక్రమాలు చేప ట్టారు. నేడు మంగళవారం కోలాటం పోటీ లు, ఉదయం 9 గంటలకు కోలాటం పోటీ లు నిర్వహించనున్నారు. పోటీలలో గెలుపొం దిన వారికి మొదటి బహుమతి రూ.15 వేలు, రెండవ బహుమతి రూ.10 వేలు, మూడవ బహుమతి రూ. 5 వేలు నగదును అందజేయనున్నారు. 12న రంగస్థలం పద్య ముల పోటీలు, 12వ తేదీ బుధవారం ఆల య ప్రాంగణంలో రాత్రి 9 గంటలకు రంగ స్థల పద్యముల పోటీలు ఏర్పాటు చేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి మొదటి బహుమతి రూ4 వేలు, రెండవ బహుమతి రూ 3వేలు, మూడవ బహుమతి రూ 2 వేలు, నాల్గవ బహుమతి రూ. 1 వేలు నగదు అంద జేయనున్నారు. 13న ట్రాక్టర్ ట్రాలీ రివర్స్ పోటీలు: ఈనెల 13వ తేదీ గురువారం ఉదయం 9 గంటలకు ట్రాక్టర్ ట్రాలీ రివర్స్ పోటీలు నిర్వహించనున్నారు. మొదటి బహుమతి రూ.2 వేలు, రెండవ బహుమతి రూ .1.5 వేలు, మూడవ బహుమతి రూ. 1 వేలు నగదు అంద జేయనున్నారు. తాళం భజన పోటీలు: ఈనెల 13వ తేదీ గురువారం రాత్రి 9 గంటలకు తాళం భజన పోటీలు జరుగును మొదటి బహుమతి రూ.12 వేలు, రెండవ బహుమతి రూ.8వేలు, మూడవ బహుమతి రూ. 6 వేలు, నాల్గవ బహుమతి రూ. 4 వేలు నగదును ప్రకటించారు. 14న చెక్కభజన పోటీలు: 14వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటలకు చెక్కభజన పోటీలను ఏర్పాటు చేశారు. మొదటి, రెండవ, మూడవ బహుబతులకు రూ.15 వేలు, రూ. 10 వేలు, రూ. 5 వేలు నగదు అందజేయనున్నారు. కల్యాణోత్సవం: శుక్రవారం ఉదయం 10 గంటలకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించనున్నారు. 14 న రాతి దూలము పోటీలు ఈనెల 14వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటలకు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సేద్యపు వృషభరాజాలచే రాతి దూలము పోటీలను నిర్వహించనున్నారు. మొదటి బహుమతిగా రూ. 30 వేలు,



రెండవ బహుమతి రూ. 25 వేలు, మూడవ బహుమతి రూ. 20 వేలు, నాలుగవ బహుమతి రూ. 10 వేలు, అయిదవ బహుమతి రూ. 8 వేలు, ఆరవ బహుమతి రూ. 5 వేలు నగదుడు అందచేయనున్నారు. బండలాగుడు పోటీలు: లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా 14వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలకు న్యూ కేటగిరి ఎద్దులచే రాత్రి దూలాము ( బండలాగుడు) పోటీలను ఏర్పాటు చేశారు. మొదటి బహుమతిగా రూ. 50 వేలు, రెండవ బహుమతి రూ. 30 వేలు, మూడవ బహుమతి రూ. 20 వేలు, నాలుగవ బహుమతి రూ. 15 వేలు, ఐదవ బహుమతి రూ. 10 వేలు, ఆరవ బహుమతి రూ. 5 వేలు నగదును అందజేయనున్నట్లు ఆల య వ్యవస్థాపకులు తెలిపారు..

## బాలుడిహత్య కేసులో సిఐడి విచారణ

(మొదటి పేజీ తరువాయి)

వెంగళాయపల్లె గ్రామానికి చెందిన గుద్దేటి తనీష్ రెడ్డి అనే బాలుడు హత్యకు సంబంధించి 2021 లో పోలీసులు కేసు నమోదు చేశారు ముందుగా బాలుడి మిస్సింగ్ కేసు నమోదు చేసి ఆ తర్వాత ఇది హత్యానని అదే గ్రామానికి చెందిన సైదుగాల్ల పెద్ద దస్తగిరి పై కేసు నమోదు చేశారు తమ కుమారుడి హత్య కేసులో నిందితులు ఒకరు కాదని ముగ్గురు ఉన్నారని సిఐడి అధికారులకు బాధితులు ఫిర్యాదు చేయడంతో సిఐడిఎస్పి స్వయంగా వెంగళాయపల్లె గ్రామానికి చేరుకొని హత్య జరిగినసంఘటన స్థలాన్ని చుట్టుపక్కల వారిని విచారించారు హత్యకు గురైనబాలుడి తల్లిదండ్రులైన గుద్దేటి సంజీవరెడ్డి శోభారాణిని హత్యకు గల వివరాలను సిఐడి ఎస్పీఅడిగి తెలుసుకున్నారు విచారణ వివరాలు తెలియాల్సి ఉంది ఈ విచారణలో ప్రొద్దుటూరు డిఎస్పి భావన సిఐడి బృందం డిఎస్పి రసూల్ సాహెబ్ సీఐ రంగస్వామి ఎస్ఐ సుబ్బరాజు ప్రొద్దుటూరు రూరల్ సీఐ బాల మద్దిలేటి ఎస్ఐ వెంకటరమణ పాల్గొన్నారు.


## ప్రకటన

కడప జిల్లా చక్రాయపేట మండలం ఈ క్రింద తెలిపిన దేవస్థానములు దేవదాయ చట్టం 30/87 ప్రకారం రిజిస్ట్రేషన్ మరియు పబ్లికేషన్ చేయుటకు ఏదైనా అభ్యంతరాలు ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన 10 రోజుల లోపు కడప జిల్లా దేవదాయ ధర్మదాయ శాఖ అధికారి గారికి లిఖిత పూర్వకంగా తెలియచేయగలరని దేవదాయ ఇన్స్పెక్టర్ శివయ్య గారు ఒక ప్రకటన లో తెలియజేయదమైనది.దేవస్థానముల వివరములు ఈ క్రింద విధముగా వున్నవి.

1) శ్రీ రామ స్వామి దేవస్థానము, మారెళ్ళమడక గ్రామము,
2) శ్రీ రామాలయం ఇసుకచింతల పల్లి గ్రామము
3) శ్రీ రామాలయం తొట్టిగాడపల్లి గ్రామము
4) శ్రీ రామాలయం గడ్డంవారిపల్లి గ్రామము
5) శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవస్థానము, మూలపల్లి గ్రామము
6) శ్రీ రామ స్వామి దేవస్థానము, బయ్యమ్మగారిపల్లి గ్రామము
7) శ్రీ రామలయం కోమటిపేట గ్రామము
8) శ్రీ సీత రామ స్వామి దేవస్థానము, బాలతిమ్మాయగారి పల్లి
9) శ్రీ రాముల వారి దేవస్థానము,మల్లికవాండ్లపల్లి గ్రామము
10) శ్రీ కోదండ రామ స్వామి దేవస్థానము, పోలిశెట్టి పల్లి గ్రామము, %ఎ/శీ% సురభి
11) శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానము,మహ దేవపల్లి గ్రామం
12) శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానము,కుప్పం గ్రామం
13) శ్రీ రామ స్వామి దేవస్థానము, చెరువుకాంపల్లి గ్రామము
14) శ్రీ అంకాలమ్మ దేవత దేవస్థానముచెరువుకాంపల్లి గ్రామము
15) శ్రీ ప్రసన్న విశ్వేశ్వర స్వామి దేవస్థానము, సిద్దారెడ్డిగారిపల్లి గ్రామము
16) శ్రీ శివాలయం, కుప్పం, నడింపల్లి గ్రామము,
17) శ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానము, నాగులగుట్టపల్లి, సురభి
18) శ్రీ రామ స్వామి దేవస్థానము, మద్దికవాండ్లపల్లి గ్రామము

ఇట్లు

సి.శివయ్య, దేవదాయ ఇన్స్పెక్టర్, కడప డివిజన్.

# నిర్బంధంతో ఉద్యమాన్ని నిలువరించలేరు-కామ్రేడ్ ఏసుదాసు



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్:** తమ హక్కుల సాధన కోసం విజయవాడలో జరుగుతున్న మహాధర్నాకు వెళుతున్న అంగ న్వాడీలను పోలీసులు అడ్డుకోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ సోమ వారం జమ్మలమడుగులోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద ఏపీ అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ అసోసియేషన్ సీఐటీయూ అనుబంధం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం సీడీపీఓకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ గౌరవఅధ్యక్షులు కామ్రేడ్ ఏసుదాసు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎవరైనా శాంతియుతంగా నిరసన తెలియజేయవచ్చు అన్నారు.తమ హక్కుల సాధనలో పోరాటం చేస్తున్న అంగన్వాడీ మహిళలకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా నోటీసు ఇవ్వకుండా బలవంతంగా నిలువరించి అరెస్టు చేసి,మహిళలు అని చూడకుండా దురుసుగా ప్రవర్తించి,అర్ధరాత్రిల వరకు అంగన్వాడీ మహిళలల ఇంటి దగ్గర పోలీసుల వాహనాలు నిలుపుదల చేసి వారిని భయాందోళనకు గురిచేసి మానవహక్కులను ఉల్లంగిస్తున్నారు.అంగన్వాడీ లను మార్గం మధ్యలో అడ్డుకున్న పోలీసులు వారిని జాగ్రత్తగా ఇంటికి చేర్చాలి కదా..?వారికి ఏదైనా జరిగేతే బాధ్యత ఎవరు..? మహిళల కోసం మహిళా పోలీసులను ఉపయోగించాలి కదా..అని ప్రశ్నించారు. ఎక్కడిక్కడ ఈడ్చి పడేయడం అత్యంత దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు.ఈ కూటమి ప్రభుత్వం మాయ మాటలు చెప్పి మభ్యపెట్టి ఓటు బ్యాంకు కోసం అంగన్వాడీలని ఉపయోగించుకుని ఇచ్చిన హామీలు నెరవేర్చమని అడిగితే మట్టికర్చులు అంటూ ఏవో కొన్ని తాయిలాలు ఇచ్చి తాంబూలాలిచ్చేశాను. ఇక తన్నుకు చావండి ఇక మీరెంత గింజుకున్నా ఒరిగేదేమీ లేదని అంటున్నది. ఈ ప్రభుత్వం మహిళలు మీద కపట ప్రేమను చూపిస్తోంది. ఐసీడీఎస్ ఏర్పడి 50 ఏళ్లు పూర్తవుతోంది. అంగన్వాడీలకు 2014 నుంచి వేతనాలు పెంచలేదు2022లో సుప్రీంకోర్టు అంగన్వాడీలకు గ్రాట్యూటీ తీర్పునిచ్చినప్పటికీ రాష్ట్రంలో అమలు కావడం లేదు,అంగన్వాడీలకు కనీస వేతనం 26,000 మంజూరు చేసి గ్రాట్యూటీ అమలు చేయాలి,రాష్ట్రంలోని మొత్తం మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్పు చేస్తూ వెంటనే జీవో విడుదల చేయాలి. హెల్పర్లకు ఉద్యోగోన్నతులకు నిర్దిష్టమైన విధి విధానాలు రూపొందించి అమలు చేయాలి.అంగన్వాడీ కార్యకర్తలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి.సర్వీస్‌లో ఉంటూ మృతి చెందే వారికి మట్టి ఖర్చులు రూ.20 వేలు ఇవ్వాలి పెండింగ్లో ఉన్న సెంటర్ అద్దెలు టీఏ బిల్లులు వెంటనే విడుదల చేయాలి. ప్రి స్కూల్‌ను బలోపేతం చేసి తల్లికి వందనం పథకంను అమలు చేయాలి.ప్రభుత్వం వైపు నుంచి ఎలాంటి స్పందన లేదని స్పందించి స్పష్టమైన హామీలు ఇచ్చి వాటిని అమలు పరిచేదాక తమ పోరాటం ఆగదు అని అన్నారు.బెదిరింపులు అక్రమంగా నిర్బందిస్తే ఊరుకునేది లేదని అన్నారు.ఈ కార్యక్రమం లో అంగన్వాడీ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కామ్రేడ్ లక్ష్మీదేవి, భాగ్యలక్ష్మి, సీఐటీయూ ఉపాధ్యక్షులు వినయ్,మున్సిపల్ యూనియన్ నాయకులు శేఖర్,నాగన్న,అంగన్వాడీ యూనియన్ కమిటీ సభ్యులు కృపామణి, మాదవి, శ్రీదేవి, హాసిని, అపర్ణ, అలైక్య, దైవానందమ్మా, సువర్ణ, అంగన్వాడీలు దాదాపు 70మంది సభ్యులు పాల్గొన్నారు.

# భూమిరెడ్డి శ్రీనాథ్ పై కేసు నమోదు

**వేంపల్లి, మేజర్‌న్యూస్:** దూరదర్శన్ రిపోర్టర్ భూమి రెడ్డి శ్రీనాథ్ రెడ్డి పైన వేంపల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయినట్టు సిఐ సురేష్ రెడ్డి తెలిపారు.ఆదివారం రాత్రి పోతిరెడ్డి శివ కు పోన్ చేసి బెదిరించాడని సామాజిక మాధ్యమాల్లో అసభ్య సందేశం తో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారని శివ పిర్యాదు చేశారు.శివ పిర్యాదు తో కేసు నమోదు చేసినట్లు సీఐ సురేష్ రెడ్డి తెలిపారు..

## మెగా డిఎసి పరీక్షలకు ఆన్-లైన్ ద్వారా ఉచిత శిక్షణ

**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, సందాలకులు విజయవాడ వారి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ బి.సీ స్టడీ సర్కిల్, కడప నందు మెగా డి.యస్.సి. పరీక్షల కొరకు ఆన్-లైన్ ద్వారా త్వరలో ఉచిత శిక్షణ ఇవ్వబడునని తెలియజేసియున్నారు. టెట్ (టిచర్ ఏలిజిబిలిటీ టెస్ట్) పరీక్షలో అర్హత సాదించిన వారికి కడప జిల్లా వాసులకు మాత్రమే బి.సి., ఈ డబ్ల్యూ ఎస్ (ఈ బి సి) కేటగిరీలకు చెందిన అభ్యర్ధుల నుండి మెగా డి.యస్.సి. పరీక్షల కొరకు ఉచిత ఆన్-లైన్ శిక్షణకు దరఖాస్తులు స్వీకరించబడును. టెట్ నందు ఉత్తీర్ణులైన వారు అర్హులు మరియు టెట్ పరీక్షల మార్కుల ఆధారంగా ఎంపిక చేస్తామన్నారు.ఈ శిక్షణ కొరకు మార్చి 10వ తేదీ నుండి దరఖాస్తు చేసుకోవలసి ఉంటుందని తెలియజేశారు. మెగా డి.యస్.సి. ఆన్-లైన్ ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తు చేయు వారు టెట్ (టిచర్ ఏలిజిబిలిటి టెస్ట్) పరీక్షలో అర్హత సాదించిన మార్కుల పత్రము, నేటివిటీ పత్రము, కుల ధృవీకరణ పత్రము, ఆదాయ ధృవీకరణ పత్రము ఆధార్ కార్డు మరియు 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు జతపరచి ఆంధ్రప్రదేశ్ బి.సి. స్టడీ సర్కిల్, ఓల్డ్ రిమ్స్ నందు గల బిసి. భవన్ రెండవ అంతస్తూ, కడప కార్యాలయము నందు మీ దరఖాస్తులు అందజేయవలెను. మార్చి 10వ తేదీ నుండి దరఖాస్తు పత్రాలను ఈకార్యాలయము నుండి పొందవచ్చును. మరిన్ని వివరాలకు నేరుగా కార్యాలయములో గాని, ఫోన్ నెం. 9849919221 9966418572 నందు సంప్రదించగలరని కడప వై.ఎస్.ఆర్. జిల్లా ఆంధ్ర ప్రదేశ్ బి.సి. స్టడీ సర్కిల్ సంచాలకులు శ్రీ యం.భరత్ కుమార్ రెడ్డి ప్రకటన ద్వారా తెలియజేశారు.

## ఎమ్మెస్సీ మొదటి సెమిస్టర్ పరీక్షా ఫలితాలు విడుదల



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** యోగి వేమన విశ్వవిద్యాలయం ఎమ్మెస్సీ మొదటి సెమిస్టర్ పరీక్షా ఫలితాలను ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్.రఘునాథరెడ్డి, కులసచివులు ఆచార్య పి.పద్మ, కంట్రోలర్ ఆఫ్ ఎగామినేషన్ ఆచార్య కెవెస్వీ కృష్ణారావు, డీన్ ఆచార్య ఎ.జి.దాముతో కలసి విడుదల చేశారు. ఈ సందర్బంగా ప్రిన్సిపల్ ఆచార్య రఘునాథ రెడ్డి మాట్లాడుతూ జనవరిలో నిర్వహించిన ఈ పరీక్షల ఫలితాలు త్వరితగతిన విడుదల కు కృషిచేసిన పరీక్షల విభాగాన్ని అభినందించారు. బోటని, బయోకెమిస్ట్రీ, జియాలజి, మైక్రోబయాలజి, ఫిజిక్స్ ఎన్విరాన్మెంటల్ సైన్సు, జెనెటిక్స్ అండ్ జీనోమిక్స్ కాంపుటేషనల్ డేటా సైన్స్ కోర్సుల లో వందశాతం ఉత్తీర్ణత లభించిందన్నారు. మ్యాథమ్యాటిక్స్ 75శాతం, ఫుడ్ టెక్నాలజి 95 శాతం, జువాలజి 96.43 శాతం, కంప్యూటర్ సైన్స్ 68శాతం, బయోటెక్నాలజి 97.62 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని వారు అభినందించారు. విద్యార్థులు ఫలితాల కోసం వెబ్సైట్‌ను సందర్శించాలని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కేవెస్వి కృష్ణారావు విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నిర్వహణ సహాయ అధికారులు డాక్టర్ కె. శ్రీనివాసరావు, డాక్టర్ మమతా కుమారి పాల్గొన్నారు.

# హిందువులపై దాడులు చేస్తే ఉపేక్షించం




(మొదటి పేజీ తరువాయి)

శ్రీరామ ఆశ్రమం గురూజీ అభినవశంకర సరస్వతి, విశ్వహింద్ పరిషత్ నాయకులు గర్జించారు. దాడి చేసిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకొని సరస్యాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. హిందువులపై జరుగుతున్న దాడులను వ్యతిరేకిస్తూ సోమవారం కడప నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మృత్యుంజయ కుంట శివాలయం నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన వేలాది మంది హిందూ భారీ ర్యాలీ నిర్వహించారు. జై శ్రీరామ్, భారత్ మాతాకి జై, హిందూ హిందూ హిందువుల ఐక్యత వర్ధిల్లాలి, హిందువులపై దాడులు నశించాలి. సనాతన ధర్మ పరిరక్షణ వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ కలెక్టరేట్ ఎదుట బైటాయించారు. ఈ సందర్భంగా ఆచలానంద సరస్వతి మాట్లాడుతూ.. హిందువులపై దాడులు చేస్తే సహించమని తెలిపారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో ఈనెల 4వ తేదీన జరిగిన స్వామి ఆలయ పార్వేటి ఉత్సవం సందర్భంగా భక్తులు ఊరేగింపు చేస్తుండగా హిందువులపై దాడి చేశారని, పోలీసులు ఆ వర్గాన్ని అదుపు చేయడంలో పడమే కాకుండా, పక్షపాతధోరణితో హిందువులపైనే అమానునంగా లాఠీచార్జిచేసి వ్రంగా గాయపరిచి అనంతరం తప్పుడు కేసులు బనాయించి జైళ్లకు సంపారని దారు. రాయచోటిలో ఊరేగింపు జరుపుకునేందుకు అన్ని అనుమతులు తీసుకొని న్ని నిర్వహించుకుంటుంటే ఆ ఉత్సవానికి ఆటంకాలు కలగకుండా చూడవలసిన పోలీసులపై ఉందన్నారు. ప్రశాంతంగా ఉత్సవాన్ని నిర్వహించుకడినే హిందువులపై, పైన దాడిచేస్తే, హిందువులను, హిందూ సంస్థలను బాధ్యుల్ని చేస్తూ కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తాము ఉత్సవాలు నిర్వహించుకునే టప్పుడు ఆటంకాలు సృష్టించి, దాడులు చేసి, తమ మనోభావాలను దెబ్బతీయడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. హిందువులపైన, ఉత్సవాలపైన దాడులు చేయడం రాష్ట్రంలో ఇదే తొలిసారి కాదన్నారు. హిందువులపై దాడులు చేస్తే తాము ఉపేక్షించమని హెచ్చరించారు. లక్షలాది మంది ప్రజలకు అన్నం పెట్టి కడుపునింపుతున్న జ్యోతిలోని శ్రీకాశినాయన ఆశ్రమాన్ని కూల్చివేసేందుకు అటవీశాఖ అధికారులు ప్రయత్నించడం శోచనీయమన్నారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు నందారపు చెన్నక్రిష్ణారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా హిందువులు, హిందూ సంస్థలపై దాడులు ఇటీవల కాలంలో పెరిగిపోయా యని అన్నారు. గత సెప్టెంబరులో చిత్తూరు జిల్లలోని వి.కోటలో హిందువులపై, కృష్ణా జిల్లాలోని పెడనలో హిందువులపైనే కాకుండా, పోలీసులు పైన కూడా దాడి చేసారని అన్నారు. గతంలో రాష్ట్రంలో పోలీస్ స్టేషన్ల పైన కూడా దాడి చేశారని, స్టేషన్లు కూడా దగ్ధం చేసిన విషయం విధితమేనన్నారు. దాడి చేసినప్పుడు వారిపై కేసులు నమోదు చేయకపోవడం, కేసులు పెట్టినా అరెస్టులు చేయకపోవడం, ఆరెస్టులు చేసినా వారికి శిక్ష పడకుండా సదరు కేసులు ప్రభుత్వమే ఉపసంహరించుకుం టుందని అన్నారు. దాడులు జరిగిన ప్రతిసారి హిందువులను బాధ్యులు చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.




# భవిత ఉపాధ్యాయులను క్రమబద్ధీకరించాలి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** భవిత కేంద్రంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం క్రమబద్ధీకరించి తగిన న్యాయం చేయాలని సమగ్ర శిక్ష స్టేట్ ఐ. ఈ అబ్జర్వర్ శైలా.కల్పన ను ఐ ఈ ఆర్ పి లు కోరారు. సోమవారం తనిఖీల లో భాగంగా కడపకు వచ్చిన ఆమెను ఐ.ఇ.ఆర్.పిలు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు ఉద్యోగ భద్రత కల్పించే విధంగా రెగ్యులర్ చేసి న్యాయం చేయాలని తెలిపారు. అలాగే ప్రభుత్వానికి తమ ద్వారా మా విన్నపాన్ని వినిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్టీలు సిద్ధారెడ్డి, రవికుమార్, చంద్రశేఖర్, కరుణాకర్, వంశీకృష్ణ, విజయమ్మ, యశోద, మమత, అనురాధ, లక్ష్మీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీల విద్యాభివృద్ధి హక్కుల కోసం పోరాడిన వీర మహిళ సావిత్రిబాయి పూలే

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** స్త్రీల విద్యాభివృద్ధి వారి హక్కుల కోసం పోరాడిన వీర మహిళ సావిత్రిబాయి పూలే అనిఐద్వా పట్టణ ఉపాధ్యక్షురాలు షేక్ కైరున్‌బీ అన్నారు. సోమవారం స్థానిక సుందరయ్య భవనము నందు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) బద్వేలు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే నేటి మహిళలకు ఆదర్శమూర్తిఅని, స్త్రీ అభ్యున్నతి కై కృషి చేసిందని,మహిళామృతులకు సావిత్రిబాయి పూలే ఆదర్శనీయమని, ఆమెను ఆదర్శంగా తీసుకొని మహిళలు హక్కుల కోసం పోరాడాలని తెలిపారు. సావిత్రిబాయి పూలే జనవరి 3 1831లో జన్మించి మార్చి10 1897లో పూణేలో మరణించారని, ఆమె భర్త గొప్ప సంఘ సంస్కర్త అయిన మహాత్మ జ్యోతిం-రావు పూలే అన్నారు. దేశంలో మహిళలకు మొదటి పాఠశాల నిర్మించిన గొప్ప వ్యక్తి అని అన్నారు. సావిత్రిబాయి పూలే ఒక భారతీయ ఉపాధ్యాయురాలు సామాజిక సంస్కర్త భారత దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అన్నారు. మహారాష్ట్రలో జ్యోతిరావు పూలేతో కలిసి భారత దేశంలో మహిళల హక్కులను మెరుగుపరచడంలో ఆమె కీలక పాత్ర పోషించిందన్నారు. ఆమెను భారతదేశ స్త్రీవాదన ఉద్యమానికి మార్గదర్శకరాలిగా భావిస్తారన్నారు.కులం మరియు లింగం ఆధారంగా ప్రజలపై వివక్షత మరియు అన్యాయమైన ప్రవర్తనను రద్దు చేయడానికి ఆమె ఎంతో కృషి చేసిందన్నారు. అటువంటి గొప్ప మహిళామూర్తి అయిన సావిత్రిబాయి పూలే ని స్మరించుకోవాల్సిన ఆవశ్యకత



ఎంతైనా ఉందన్నారు.కానీ నేడు దేశంలో మహిళలు,స్త్రీ లు చదువు కోసం గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా దూరం అవుతున్నారు అన్నారు. దేశంలో నేడు మహిళలపై నిత్యం దాడులు, అత్యాచారాలు ఎక్కువ అయ్యాయని మహిళలకు రక్షణ కరువైందని అన్నారు. బలమైన చట్టాలు వున్నప్పుడే దోషులకు కఠినమైన శిక్షలు పడినప్పుడే మహిళలపై దాడులు,అత్యాచారాలు తగ్గుతాయని అన్నారు. మహిళలు ఉన్నత చదువులు చదివి మార్గదర్శకులు అవ్వాలని దానికి ప్రభుత్వాల సహకారాలు వుండాలని అన్నారు.హక్కుల కోసం మహిళలు సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు సగిలి రాయప్ప, ఐద్వా మహిళా సంఘము పట్టణ నాయకురాళ్లు బాలమ్మ, రత్తమ్మ, మస్తాన్ బీ, రామలక్ష్మమ్మ, మస్తానమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తులు కర్రలతో దాడి కేసు నమోదు చేసిన ఎస్ఐ కొండారెడ్డి

**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** కడప జిల్లా పోరుమామిళ్ల మండలం కొండుగారిపల్లె గ్రామం బ్రిడ్జి సమీపంలో ఆదివారం రాత్రి టేకూరుపేట గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన ముత్యాల చెనరాయుడు తన స్కూటీ లో ఇంటికి వెళుతున్న సమయంలో గుర్తుతెలియని ముగ్గురు వ్యక్తులు కర్రలతో దాడి చేశారని పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ కొండారెడ్డి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## తాళ్ళప్రొద్దుటూరులో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం



**జమ్మలమడుగు, (కొండాపురం) మేజర్‌న్యూస్:** తాళ్ళ ప్రొద్దుటూరు పంచాయతీలో పిఎంఎస్‌బివై పథకం వల్ల కలిగే ప్రయోజనాలు, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ఏపీవై, ఎస్ఎస్‌వై ఇన్సూరెన్స్ భీమా పథకాలపై సోమవారం సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్స్ అవగాహన కలిగించారు. వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన అనేది ఒక సామాజిక భద్రతా పథకం. 2015 బడ్జెట్లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మూడు సామాజిక భద్రత పథకాలలో ఇది కూడా ఒకటని, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పింఛన్ యోజనతో ఇన్సూరెన్స్ ద్వారా ప్రమాదవశాత్తు మరణించిన లేదా వైకల్యం పొందిన ఈ పథకం అండగా ఉంటుందని ఈ పథకం ఒక కాల పరిమితి ఏటా దీని పునరుద్ధించుకోవలసి ఉంటుంది.18 నుండి 70 సంవత్సరాల మధ్య వయసున్న వ్యక్తులు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ప్రయోజనాలను చెప్పారు.ఏదైనా బ్యాంకులో పొదుపు ఖాతా ఉండాలన్నారు. సామాన్యుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం పలు రకాల పథకాలను అందుబాటులోకి తీసుకొచ్చిన అన్నారు.లైఫ్ ఇన్సూరెన్స్ అనేది ప్రతి ఒక్కరూ తప్పకుండా భీమా చేయించుకోవాలన్నారు కుటుంబాన్ని పోషించే వ్యక్తి అనుకోని విధంగా దూరమైనప్పుడు ఇంటిల్లిపాది ఆర్థికంగా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఆదాయం కోల్పోయి కష్టాల్లో పడాల్సి వస్తుంది. లైఫ్ ఇన్సూరెన్స్ ఉంటే కొంతవరకైనా ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడవచ్చు అని సిఎఫ్ఎల్ కౌన్సిలర్ పోతన పోయిన బాలరాజు యాదవ్, ఎస్.గురుశంకర్, వెలుగు సిసి గంగాధర్ ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తాం

### ఎమ్మార్వో సుబ్బలక్షుమ్మ

**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండల లోని వేమలూరు గ్రామంలో మూడు రోజులుగా రెండు కుటుంబాల మధ్యన ఉన్నటువంటి ప్రభుత్వ భూమి కోసం ఘర్షణ చోటు చేసుకుంటున్నడంతో స్థల వివాదాన్ని రెండు కుటుంబాల నుండి అట్లూరు మండల తహసిల్దార్ సుబ్బలక్షుమ్మ కు అర్జీ అందడంతో ఆమె సోమవారం గ్రామంలో ప్రభుత్వ భూమి ఉన్న స్థలానికి స్థానిక ఎస్సై రామకృష్ణ తో కలిసి పరిశీలించారు అనంతరం వారు ఇరు కుటుంబాలతో మాట్లాడిన తర్వాత స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి బోర్డు పెడతామని నిర్ణయం తీసుకున్నారు ఈ స్థలాన్ని ఇల్లు కోసం స్థలం లేని వారికి కేటాయించడం జరుగుతుందని తెలిపారు ఫెన్సింగ్ వేసిన తర్వాత ఎవరైనా కూడా స్థలం విషయంలో కలగజేసుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపడం జరిగింది అనంతరం ఈ స్థలంలో విషయంలో ఫెన్సింగ్ వేసి బోర్డు పెడతామని చెప్పటంతో గ్రామంలోని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు ఎక్కడైనా కూడా వ్యవసాయం చేసుకునే భూములలోను అక్రమంగా కబ్జా చేస్తేనో ఊరి బయట ఉన్నటువంటి పొలాలలో మున్సిపాలిటీలలో ఫెన్సింగ్ ఏర్పాటు చేసి బోర్డు పెడతారని గ్రామాలలో నివాసం ఉండే ఇంటి బయట కంచె వేస్తుండటంతో చర్చనీయాంశం అవుతోంది గ్రామంలోని ప్రజలందరూ కూడా దీని గురించే చర్చించుకుంటున్నారు గత 45 ఏళ్లలో ఎప్పుడూ లేని సమస్య ఇప్పుడు ఎందుకు వచ్చిందోనని చర్చించుకుంటున్నారు ఫెన్సింగ్ వేస్తే ఆ స్థలం అపరిశుభ్రంగా మారుతుందని వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ప్రభుత్వ భూమి అయినందున ప్రజలకు ఉపయోగపడే విధంగా ఆ స్థలాన్ని వినియోగించాలని గ్రామ ప్రజలు



అభిప్రాయపడుతున్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సుబ్బ లక్షుమ్మ, ఎస్సై రామకృష్ణ, వీఆర్వో సుబ్బన్న, సర్వేయర్ మౌనిక, వీఆర్ఏ నాగేశం తదితరులు పాల్గొన్నారు స్థానిక సర్పంచ్ ముడమాల గోవర్ధన్ రెడ్డి ని సమస్యపై వివరణ కోరగా గ్రామంలో దాదాపు 45 సంవత్సరాల నుండి స్థలం విషయంలో రాని సమస్య ఇప్పుడు ఎందుకు వచ్చిందని రాజకీయ ధోరణిలో వ్యవహరించటం సమంజసం కాదని ఏదేమైనా గ్రామప్రజలకు ఉపయోగపడే విధంగా ఆ స్థలాన్ని వినియోగిస్తే బాగుంటుందని ఫెన్సింగ్ వేసిబోర్డు పెడితే ఆ స్థలం చుట్టూ పరిసరాలు అపరిశుభ్రంగా మారి చుట్టుపక్కల ఉన్న కుటుంబాలకు వ్యాధులు ప్రభలిస్తాయని కోరారు.



## రామాపురం పుణ్యక్షేత్రంలో వైభవంగా ఏకాదశి ఉత్సవాలు

### గరుడ వాహనంపై విహరించిన శ్రీ మహాలక్ష్మి సమేతమోక్ష నారాయణుడు



**కమలాపురం మేజర్‌న్యూస్ :** కమ లాపురం మండలం పరిధి. లోని రామపురం క్షేత్రం లో నిత్య కళ్యాణ మూర్తు లుగా వెలసిన శ్రీ మహా లక్ష్మీ సమేత మోక్ష నారా యణ స్వామి, వల్లి దేవ సేన సమేత సుబ్రహ్మ ణ్యేశ్వర స్వామి వార్ల ఆల యంలో ఏకాదశి వేడు కలు ఆలయ నిర్వాహకులు సాయినాథ్ శర్మ సమక్షంలో వైభవంగా నిర్వహించారు. ఉత్తర ద్వారం ద్వారా ఆలయంలోకి భక్తులు ప్రవేశించి స్వామివారిని దర్శించుకున్నారు. ఏకాదశి సందర్భంగా స్వామివారికి ప్రత్యేకంగా అభిషేకం , కళ్యాణం నిర్వహించారు. సాయంత్రం శ్రీ మహాలక్ష్మి సమేత మోక్షం నారాయణస్వామి వార్లు గరుడ వాహనంపై మాడవీధులలో విహరించారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు.

## పీఎం యస్ యంఏ కార్యక్రమంలో గర్భవతులకు వైద్య పరీక్షలు

### డిప్యూటీ డిఎంహెచ్ఓ మల్లేష్

**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** బ్రహ్మంగారిమఠం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పీఎం ఎస్ యం ఏ కార్యక్రమం ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా వైద్య సేవలను పరీక్షలు చేపట్టి గర్భవతులకు ఆహార భాగంగా పండ్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర లో గర్భవతులకు పోషకాహారంలో భాగంగా పండ్లు వైద్యాధికారి డిప్యూటీ, మల్లేష్ చేతుల మీదుగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గర్భవతులకు ప్రత్యేకంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా వైద్య సేవలను పరీక్షలు చేసి వారికి తగిన మందులను ఆహార భద్రతలో భాగంగా మంచి పదార్థాలు జనాలని ఆకుకూరలు వంటి వాడి గర్భవతులు తమ పోషకాహారం ద్వారా బిడ్డలకు జన్మని ఇవ్వాలని ప్రతినెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు తప్పనిసరి చేయించుకొని బిడ్డకు ఎలాంటి వ్యాధి చొకాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాన్పులు అదే విధంగా చూడాలని సిబ్బంది కూడా సూచించారు ప్రతి నెల ఆశా కార్యకర్తలు ఏఎన్ఎంలు గర్భవతులను బాలింతలను వైద్య పరీక్షలను చేయించుకున్న విధంగా చూడాలని వారికి సూచించారు ఈ



కార్యక్రమంలో వైద్య అధికారి సంపత్ కుమార్, సి హెచ్ ఓ, సాంబశివరెడ్డి సూపర్వైజర్, పుష్పరాజ్ రమణమ్మ హెల్త్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు ఏఎన్ఎంలు ఆశ కార్యకర్తలు హెల్త్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## వైవీయూలో రక్తదాన శిబిరం

**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** యోగి వేమన యూనివర్శిటీ కళాశాల జాతీయ సేవా పథకం, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంకు,యూనివర్సిటీ ఆఫ్ యోగీ ఫౌండేషన్‌తో కలిసి మంగళవారం ఉదయం వైవీయూ ఆరోగ్యకేంద్రంలో "రక్తదాన శిబిరాన్ని" నిర్వహిస్తున్నారు. ఈ విషయాన్ని ప్రజా సంబంధాల విభాగం సంచాలకులు డా.పి.సరిత ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్, అకడమిక్ కన్సల్టెంట్స్, రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు పాల్గొని రక్తదానం చేయాలని ఎన్.ఎస్.ఎస్ వైవీయూ సమన్వయకర్త డా. వెంకట్రామిరెడ్డి కోరారని ఆమె తెలిపారు.

# యువత పోరు పోస్టర్‌ను ఆవిష్కరించిన గోవిందరెడ్డి, ఎమ్మెల్యే



యువత పోరు పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్మెంట్ పేద పిల్లలపై కక్ష సాధింపు చర్యలకు దిగిన చంద్రబాబు ప్రభుత్వం5 త్రైమాసికాలుగా ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు పెండింగ్ పెట్టి రాక్షసత్వం ౖ ఫీజులు కట్టకపోవడంతో కాలేజీల నుంచి విద్యార్థులను వెళ్లగొడుతున్న యాజమాన్యాలు దిక్కు తోచని స్థితిలో చదువులు మధ్యలో ఆగిపోతున్నా సర్కారు చోద్యం కాలేజీలకు వెళ్లాల్సిన విద్యార్థులకు పొలాల బాట పట్టి కూలి పనులు చేసుకుంటున్న దుస్థితి ౖ పేద పిల్లలకు పెద్ద చదువులు సాకారం చేస్తూ ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని తీసుకొచ్చిన వైయస్సార్ ౖ నిరుపేద ఇళ్ల నుంచి డాక్టర్లు, ఇంజనీర్లు, సైంటిస్టులు తయారు కావాలన్న సమున్నత లక్ష్యంతో నాడు ఫీజుకు శ్రీకారం చంద్రబాబు సర్కార్ 2014-19 మధ్యలో ఈ పథకానికి తిలోదకాలు ఉద్దేశపూర్వకంగా బకాయిలు పెట్టి, కాలేజీ యాజమాన్యాలను, విద్యార్థులను ఇబ్బందులపాలు చేసిన చంద్రబాబు వైయస్సార్ బాటలో మరో రెండడుగులు ముందుకేసి 93 శాతం మంది పిల్లలకు మేలు చేసిన వైయస్ జగన్ౖ మన పిల్లల తలరాతలు మార్చాలంటే అది ఒక్క చదువుతోనే సాధ్యమని నమ్మిన జగన్ ప్రభుత్వంఆ దిశగా పరిపాలనలోనూ విప్లవాత్మక నిర్ణయాలు పేదలకు న్యాయం చేయా లన్న చిత్తశుద్ధి. సంకల్పంతో పాలనలోనూ సంస్కరణలుపేదలు చదువుకోరాదన్న ఉద్దేశంతో ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై చంద్రబాబు కుట్రలు అందుకే వారి చదువులకు అడుగడుగునా ఆటంకాలు సృష్టిస్తూ ఇబ్బందులు ప్రజారోగ్య రంగాన్ని బలోపేతం చేయడానికి వైయస్సార్ సీపీ హయాంలో 17 కొత్త మెడికల్ కళాశాలలు ఇందులో 5 కళాశాలల్లో తరగతులు ప్రారంభం మిగిలిన వాటిలో తరగతులు ప్రారంభించాల్సి ఉంది.కానీ వాటిని ప్రైవేటీకరించడానికి యత్నిస్తున్న కూటమి సర్కార్ ఇచ్చిన మెడికల్ సీట్లను కూడా వద్దంటూ రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాయడం దుర్మార్గం 2019లో వైయస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.8 వేల కోట్లకు పైగా నిధులతో ఒకేసారి 17 వైద్య కళాశాలలు నిర్మాణానికి శ్రీకారం విజయనగరం, ఏలూరు, రాజమహేంద్రవరం, మచిలీపట్నం, నంద్యాల వైద్య కళాశాలలు 2023లో ప్రారంభం అదనంగా 750 ఎంబీబీఎస్ సీట్లలో ప్రవేశాలు కల్పించిన వైయస్సార్ సీపీ ప్రభుత్వం 2019 వరకు రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలో కేవలం 11 వైద్య కళాశాలలు వందేళ్ల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒకేసారి 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని చేపట్టిన వైయస్ జగన్ దేశవ్యాప్తంగా వచ్చే ఐదేళ్లలో 75 వేల మెడికల్ సీట్లు పెంచుతామని కేంద్ర ప్రభుత్వం ప్రకటన వేగంగా వైద్య కళాశాలలను నిర్మాణం దీంతో తొలి ఏడాది ఎంబీబీఎస్ తరగతులు ప్రారంభించడానికి వీలుగా కళాశాలల్లో 80 శాతం మేర సివిల్ పనులు పూర్తి. మిగతా 12 కాలేజీలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కూటమి ప్రభుత్వం కొత్త కాలేజీలను, వాటి ద్వారా పేద విద్యార్థులకు వచ్చే సీట్లను అడ్డుకుంటున్న కూటమి ప్రభుత్వం వెంటనే మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలి ప్రభుత్వ ఆధీనంలోనే కాలేజీలను నడపాలి. కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షులు సుందర్ రాంరెడ్డి, మండల కన్వీనర్లు ప్రభాకర్ రెడ్డి, మల్లేశ్వర్ రెడ్డి, రవిచంద్రరెడ్డి, రాష్ట్ర జిల్లా అనుబంధి బాగా నాయకులు యద్దారెడ్డి, రామసుబ్బారెడ్డి, వెంకటేశ్వర్లు, రమేష్ బాబు, నాగేశ్వరరావు, హరికృష్ణ రెడ్డి, చాపాటి సాయి నారాయణ రెడ్డి, పార్టీ నాయకులు సుబ్బారెడ్డి, శ్రీరాములు, మౌలాలి, హుస్సేన్, నారాయణ, నాగ సుబ్బారెడ్డి, చెన్న కృష్ణారెడ్డి, వెంకటసుబ్బయ్య, కేశవరెడ్డి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కార్యకర్తను పరామర్శించిన తెదేపా నాయకులు



ఓఇబ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ బ్రహ్మంగారి మఠం మండలం రేకులకుంట గ్రామానికి చెందిన గంగన్న గారి మనవడు ఇటీవల కాలంలో యాక్సిడెంట్ అయ్యి ప్రమాదానికి గురికాగా విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి యువ నాయకులు ఖానాల మల్లికార్జున్ రెడ్డి, సాంబశివారెడ్డి, తెదేపా నాయకులు మేకల సుధాకర్, పూటలా శివ,పూజ శివ యాదవ్, రామాంజనేయులు నాయుడు, నాగయ్య, మస్తాన్, గంగరాజు, సూరి, చంద్ర, నాగేంద్ర, వారి నివాసానికి చేరుకొని పరామర్శించి పార్టీపరంగా వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని, త్వరగా కోలుకోవాలని ఆశించారు.

## ఆత్మహత్యలు వద్దు - బతికి సాధించాలి

### టిడిపి ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి




జమ్మలమడుగు మేజర్ న్యూస్:విద్యార్థులు ఆత్మహత్యలు మాని బతికి సాధించాలని కడప జిల్లా టిఎన్ఎస్ఎఫ్ ముద్రించిన పోస్టర్లను సోమవారం జమ్మలమడుగు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ చదివిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్ టిఎన్ఎస్ఎఫ్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పుడున్న పోటీ ప్రపంచంలో విద్యార్థులు మానసిక స్థితి శక్తి సామర్థ్యాలను పరిగణలోకి తీసుకోకుండా తీవ్రమైన ఒత్తిడికి గురవుతూ తల్లి దండ్రుల ప్రేమ అనురాగాలను పక్కనపెట్టి ఇతరత్రా కారణాలతో జరుగుతున్న ఆత్మహత్య సంఘటనలు తీవ్ర ఆవేదనకు గురి చేసిందన్నారు. ఇష్టంగా చదవండి ఆత్మహత్యలు వద్దు బతికి సాధిద్దాం అనే అంశంపై విద్యార్థుల్లో చైతన్యాన్ని నింపాలని ఉద్దేశంతో కడప జిల్లా టీఎన్ ఎస్ఎఫ్ బృందం పనిచేస్తుందన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో ముందడుగు వేసి సదస్సులు అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నామని తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తొందరపాటు నిర్ణయాలతో ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడవద్దని కోరారు. కార్యక్రమంలో టిఎన్ ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి నవీన్ రాయల్, జిల్లా అధికార ప్రతినిధి సిద్ధార్థ, జిల్లా కార్యదర్శి ఫరీద్, మహేష్, రంగనాథ్, మధు, వీరప్రతాప్, నాయక్ పాల్గొన్నారు.

### ఏపీజీబీ ప్రధాన కార్యాలయం కడపలోనే కొనసాగించాలని

## ఆర్థిక మంత్రికి లేఖ రాసిన మిథున్‌రెడ్డి

కడప సిటీ మేజర్ న్యూస్ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయాన్ని రూరల్ బ్యాంకుల విలీనం తర్వాత కూడా కడప లోనే కొనసాగించాలని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను వైసీపీ లోక్ సభా పక్ష నేత మిథున్ రెడ్డి కోరారు, ఈ మేరకు అయన లేఖ రాశారు. ఈ సందర్భంగా రాయలసీమ ఇంటలెక్చువల్స్ ఫోరం, రాయలసీమ అభివృద్ధి వేదిక, సేవ్ పబ్లిక్ సెక్టార్ కమిటీ కోరుతున్నట్టుగా ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని రాష్ట్రంలో మరో మూడు గ్రామీణ బ్యాంకులతో విలీనం తర్వాత కూడా కడపలో ప్రధాన కార్యాలయాన్ని కొనసాగించడం న్యాయమని అన్నారు. రాయలసీమ ప్రాంతంలో పనిచేస్తున్న ఏపీజీబీ మౌలిక వసతులు, రిజర్వులు, ఎక్కువ బ్రాంచ్ లు, మంచి పనితీరు, దక్షిణ భారతదేశంలోనే క్యాష్ చెస్ట్ సౌకర్యం ఉన్న ఒకే ఒక్క బ్యాంకు ౖ ఇలా ఏ కొలమానంతో చూసినా గొప్పగా పనిచేస్తున్నదని అన్నారు. ఏపీజీబీ బ్యాంకుకు ఉన్న టెక్నాలజీ రీతులపై పట్టు దృష్టిలో పెట్టుకున్నప్పుడు, కడప సరైన కేంద్రంగా రాష్ట్రస్థాయిలో సేవలందించగలుగుతుందని అన్నారు. వెనుకబడిన ప్రాంతాలకు, రైతాంగానికి, చిన్న పరిశ్రమలకు, చిన్న వ్యాపారాలకుసేవలందించే గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయం కూడా అలాంటి వాతావరణం (ఎకో సిస్టమ్) ఉన్న కడపలోనే ఉండడం న్యాయమని అన్నారు. ఈ దిశగా కేంద్ర ఆర్థిక శాఖ తక్షణం నిర్ణయం తీసుకోవాలని మిథున్ రెడ్డి కోరారు.

## కోర్టు కానిస్టేబుల్ రఘునాథ్‌ను పరామర్శించిన తులసి రెడ్డి



వేంపల్లి మేజర్ న్యూస్ :వేముల పోలీష్ స్టేషన్‌లో కోర్టు కానిస్టేబుల్‌గా పని చేస్తున్న రఘునాథ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో చేయి విరిగింది. ఈ విషయం తెలిసిన రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసిరెడ్డి, వేముల మండల పరిషత్ మాజీ అధ్యక్షులు ఓబయ్య,కాంగ్రెస్ నాయకులు శ్రీయుతులు బీగాల రామ కృష్ణ, అమర్‌నాధ్ రెడ్డి, ఉత్తన్న, వెంకటేష్, అయిచర్ రమణ రఘునాథ్‌ను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## అంగన్వాడీలపై నిర్బంధాలు హేయమైన చర్య

### కమలాపురం మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన

కమలాపురం మేజర్ న్యూస్ అంగన్వాడి వర్కర్స్ తలపెట్టిన చలో విజయవాడ మహా ధర్నాకు రైళ్లలో, బస్సుల్లో వెళ్తున్న అంగన్వాడీలను ఎక్కడపడితే అక్కడ అర్ధరాత్రి అపరాత్రి అని తేడా లేకుండా ఎక్కడబడితే అక్కడ అరెస్టులు చేయడం దుర్మార్గపు చర్యని తక్షణం అరెస్టు చేసిన వారిని వదిలి పెట్టాలని ఏఐటియుసి జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కేసి.బాదుల్లా, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏరియా కార్యదర్శి రాణి, సిపిఐ కమలాపురం ఏరియా సహాయ కార్యదర్శి నాగేశ్వరరావు లు డిమాండ్ చేశారు. సోమవారం కమలాపురం మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట అంగనవాడీ వర్కర్లు తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమానికి వెళ్లవద్దంటూ పోలీసులు నోటీసులు అక్రమ అరెస్టులు నిర్బంధాలు అరెస్టు వారిని తక్షణమే విడుదల చేయాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించి తాసిల్దార్ శివరామరెడ్డి గారికి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగనవాడీ వర్కర్లు తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమానికి పోలీసులు అనుమతిలిచ్చి జిల్లాలలో మాత్రం కార్యక్రమానికి వెళ్లొద్దంటూ పోలీసులు నోటీసులు ఇచ్చినా లెక్కచేయకపోవడంతో పోలీసులు ఎక్కడబడితే అక్కడ కొంతమంది అంగనవాడీ టీచర్లు, హెల్పర్లు తిరుమల ఎక్స్ప్రెస్, ధర్మవరం ఎక్స్‌ప్రెస్ రైలుకు, మరికొంత మంది బస్సుల్లో తరలివెళుతుండగా వారిని పోలీసులు బలవంతంగా అడ్డుకున్నారని అక్కడ




అనుమతి ఇచ్చి ఇక్కడ అరెస్టులు చేయడం ఏమిటని ప్రశ్నించారు. గత ప్రభుత్వ కాలంలో 42 రోజుల అంగన్వాడి సమ్మెకు ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సైతం మద్దతు తెలిపి గత 11 నెలల కాలంలో అగ్రిమెంట్ ప్రకారం వేతనాలు పెంచకపోవడం బాధాకరంగా ఉందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వకపోయినా తెలం గాణ అయినా వేతనాలు పెంచాలని గ్రాజిటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సాధికారిక సర్వేలో అంగన్వాడీ కార్యకర్తలు ప్రభుత్వ ఉద్యోగు లుగా తీసివేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాళ్ళు లక్ష్మీదేవి ,అరుణ, యశోద పాల్గొన్నారు.

## మండల విద్యాశాఖ అధికారికి వినతి-ఏబీవీపీ



కాశినాయన మేజర్ న్యూస్ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో నరసాపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొన్ని రోజుల నుంచి విద్యార్థులు పాఠశాలకు వచ్చి ఉదయం హాజరు పలికి...మధ్యాహ్నం నుంచి బయటికి వెళ్లి పోతున్నారని ఏబీవీపీ నాయకులు అభిలాష్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొండిశెట్టి గారికి విషయం చెప్పినప్పటికీ ఆయన నాకు సంబంధం లేదు...నా పని ఆఫీసు రూమ్‌లో కూర్చోవడం మాత్రమే... అధికారులు కూడా నన్ను ఏమి అడగలేరు అని నిర్లక్ష్యపు సమాధానం ఇవ్వడంతో ఈరోజు నరసాపురంలోని మండల విద్యాశాఖ అధికారి నిర్మల మేడమ్ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ అభిలాష్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు దారిలో వెళుతుంటే దండించి వాళ్లని మంచి విద్యార్థులుగా తీర్చిదిద్దాల్సినటువంటి ప్రధానోపాధ్యాయుడు కొండిశెట్టి గారు విద్యార్థులు ఏమైపోయినా నాకు సంబంధం లేదు అనటం సిగ్గుచేటు అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారిపై వెంటనే చర్యలు తీసుకొని వారిని విధుల నుంచి తొలగించి విద్యార్థుల కోసం పనిచేసే నూతన ప్రధానోపాధ్యాయుడిని నియమించాలని "మండల విద్యాశాఖ అధికారి" నిర్మల మేడం గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. లేనిపక్షంలో ఏబీవీపీ విద్యార్థుల కోసం తమ ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## ఏఐఎంఎస్ ఒలంపియాడ్ హంట్ పరీక్షలో శ్రీ వివేకానంద విద్యార్థుల ప్రతిభ



సింహాద్రిపురం మేజర్ న్యూస్ ఏఐఎంఎస్ ఒలంపియాడ్ హంట్ వారి ఆధ్వర్యంలో కడప లో నిర్వహించిన పోట్టి పరీక్షలో ప్రతిభ కనుపరచిన వారికి హైదారాబాద్ రవీంద్ర భారతి ఆడిటోరియంలో 09-03-2025 ఆదివారం రోజున నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో "శ్రీ వివేకానంద హై స్కూల్, సింహాద్రిపురం" విద్యా ర్థులు 1.ఎస్ హిమజ జాతీయ స్థాయి 8వ ర్యాంక్, 2. ఆర్. జస్మిత రెడ్డి రాష్ట్ర స్థాయిలో 10వ ర్యాంక్, 3.కె. మొహమ్మద్ సజన జోనల్ స్థాయిలో 1 వ ర్యాంక్ సాధించినందుకు, ఆ విద్యార్థులకు సన్మానం చేసి, మెడల్స్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కె. ఖాదర్ వలి, డైరెక్టర్ కె. జఫర్, హెడ్మిస్ట్రెస్ శహనాజ్ బేగం, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులను అభినందించారు.

# పగిలిన రోళ్ళు... రోహిణి కార్తెకు ఆనవాళ్లు

పులివెందుల మేజర్ న్యూస్ పగిలిన రోళ్లను చూస్తే రోహిణి కార్తెకు ఆనవాళ్లుగా గుర్తించడం అలవాటు. ప్రాచీన కాలము నుంచి కూడా రోహిణి కార్తెలో రోళ్ళు పగులుతాయన్న కథ ఇప్పటికీ నడుస్తోంది. జ్యోతి చక్రంలో ఉన్న 27 నక్షత్రాలను తెలుగు ప్రజలు కార్తెలు అని పిలుస్తారు. వీటిలో వేసవిలో చివరిగా వచ్చే కార్తెను రోహిణీ కార్తె అంటారు. రోహిణి కార్తె వచ్చింది అంటే ఎండలు మరింత పెరుగుతాయి. రోహిణి కార్తెలో రోళ్లు పగిలే విధంగా ఎండలు దంచేస్తాయనేది మనకు తెలుస్తుంది. ఈ నాలుగు నెలల ఎండాకాలంలో ఎండలు తొలి రోజులలో కొద్దికొద్దిగా పెరిగి ఉగాది నుండి వేడి తాపం ఎక్కువ అవుతుంది. దినదిన ప్రవర్తమానంగా సూర్యభగవానుడు తన ప్రతాపాన్ని మనకు చూపిస్తాడు ఎండాకాలంలో చివరికార్తె అయిన రోహిణిలో ఎండలు దద్దరిల్లుతాయి ఈ ఏడాది ప్రవేశించిన రోహిణి కార్తె జూన్‌లో ముగియనుంది. ఈ పక్షం రోజులపాటు అధిక వేడి, వడగాల్పులు ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుందని శాస్త్రజ్ఞులు చెబుతున్నారు కార్తెల ఆధారంగా వ్యవసాయం కూడా సాగిస్తారు అశ్విని కార్తె వస్తే అడుగు కూడా తడవదని, భరణి కార్తె వస్తే బండలు బద్దలవుతాయని, మృగశిర వస్తే ముసలియద్దు రంకెలు వేస్తుందని ఆరుద్ర అంటే ఆదాయాలబాన అని, స్వాతి కాత్యలో షర్టు బండలు కూడా మొలకెత్తుతాయని, రోహిణి ఎండలకు రోళ్లు పగులుతాయని పెద్దలు చెబుతున్నారు. వ్యవసాయ సీజన్లో వర్షాలు రాని పక్షంలో ఉత్తర చూసి ఎత్తర గంప అంటే హస్తకార్తెను చూసి చూసి అందరం వెళ్దాం అనే సామెత ఇప్పటికీ వినవస్తోంది. జ్యోతి శాస్త్ర ప్రకారం 27 నక్షత్రాల ఆధారంగా పంచాంగాలు జాతకాలు క్యాలెండర్లు తయారు చేస్తారు.



సూర్యోదయ సమయానికి ఏ నక్షత్రం చంద్రునికి దగ్గరగా ఉంటే ఆ నక్షత్రం పేరు పెడతారు. తెలుగు ప్రజలు మాత్రం ఈ నక్షత్రాలను కార్తెలు అని పిలుస్తారు. మనం చంద్రుని ప్రకారం సూర్యమానం ప్రకారం సూర్యుడు ఏ నక్షత్రానికి దగ్గర ఉం ఉంటారో ఆ నక్షత్రం కార్తెగా పిలుస్తారు. మొత్తం మీద ప్రాచీన కాలం నుంచి వస్తున్న కార్తెలు వ్యవసాయం, పండుగలు, సంస్కృతి సంప్రదాయాలుతదితర వాటిని నేటికీ గుర్తు చేస్తున్నాయని చెప్పడంలో సందేహం లేదు

# సహజసిద్ధమైన కూరగాయలను మాత్రమే తినాలి

## ఆసుపత్రిలో కూరగాయల విక్రయ కేంద్రం ప్రారంభం



ముద్దనూరు మేజర్ న్యూస్: గర్భవతులు, బాలింత మహిళలు సహజ సిద్ధ పద్ధతుల ద్వారా పండించిన కూరగాయలను మాత్రమే తినాలని ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నాగార్జున తెలిపారు. సోమవారం ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సహజ సిద్ధంగా పండిన కూరగాయల విక్రయ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని ముద్దనూరు వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి ఈ కూరగాయల విక్రయ కేంద్రాన్ని సందర్శించినట్లు తెలిపారు. సహజ సిద్ధ పద్ధతుల ద్వారా పండిం చిన కూరగాయలు తినడం ద్వారా కలిగే లాభాలను, డాక్టర్ నాగార్జున, వ్యవ సాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి విసదీకరించడం జరిగిందని వ్యవసాయ అధికారి వెంకటకృష్ణాడికి తెలిపారు. గర్భవతులు వారికి పుట్టబోయే బిడ్డ ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఆరోగ్యకరమైన కూరగాయలు, పండ్లు తినాలని సూచించినట్లు తెలుపడం జరిగిందన్నారు. రసాయన రహిత, సహజ సిద్ద పద్ధతులను అనుసరించి పండించిన ఆరోగ్యకరమైన కూరగాయలను డాక్టర్ నాగార్జున వ్యవసాయ అధికారి వెంకట కృష్ణారెడ్డి చేతుల మీదుగా గర్భవతులకు, బాలింతలకు అందించినట్లు తెలిపారు. గర్భంలో ఉన్న బిడ్డ ఆరోగ్యంగా ఉండేందుకు మంచి ఆహారం తీసుకోవాలన్నారు. సహజ సిద్ద పద్ధతుల ద్వారా పండించిన రసాయన రహిత కూరగాయలను ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం ప్రతి నెల 9 వ తేదీన ఆసుపత్రి ప్రాంగణంలో పకృతి విభాగ సిబ్బంది తమ సొంత పొలాల్లో పండించిన కూరగాయలను, సాధారణ ధరలకే ఆరోగ్యవంతమైన, నాణ్యమైన కూరగాయలు,ఆకు కూరలును కొనుగోలు చేసే విధంగా ఆస్పత్రికి వచ్చిన బాలింత మహిళలు,గర్భవతి మహిళలకు అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. పుట్టబోయే బిడ్డ ఆరోగ్యకరమైన కూరగాయలు తిని ఆరోగ్యవంతంగా,దృఢంగా, ఉండేవిధంగా ప్రతి తల్లి జాగ్రత్తలు తీసుకోవా లన్నారు. పుట్టబోయే బిడ్డ ఆరోగ్యం తల్లి చేతుల్లోనే ఉందన్నారు. కార్యక్రమం లో పకృతి విభాగంలో పనిచేస్తున్న నాచురల్ ఫామింగ్ అసిస్టెంట్ సహజ సిద్ధ పద్ధతుల ద్వారా పండించిన కూరగాయలు ఉపయోగాలను తెలియజేయడం జరిగిందని వ్యవసాయ అధికారి వివరించారు. కార్యక్రమంలో ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మండల ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాసరెడ్డి, సూపర్ వైజర్, పకృతి వ్యవసాయ విభాగపు సిబ్బంది, వివిధ గ్రామాల పకృతి వ్యవసాయ విభాగపు సిబ్బంది తదితరులు పాల్గొన్నట్లు వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి వివరించారు.

# యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

యర్రగుంట్ల మేజర్ న్యూస్ ఈనెల 12న వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు యువత పోరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జమ్మలమడుగు మాజీ ఎమ్మెల్యే డాక్టరు మూలే సుధీర్ రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి యువత పోరు పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యార్థులు, నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ చంద్రబాబు సర్కారుపై నిరసన గళం వినిపిస్తూ వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీన కడపలో జరగబోయే యువత పోరు కార్యక్రమానికి విద్యార్థులు, తల్లిదండ్రులు విజయవంతం చేయాలని కోరారు. విద్యార్థులకు అండగా ఉండాలని ఫీజు పోరు యువత పోరు కార్యక్రమం చేపడుతున్నామన్నారు. విద్యార్థులను నమ్మించి కూటమి ప్రభుత్వం మోసం చేసిందని ఫీజు రీయంబర్స్మెంట్ ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తుందని ఆయన మండిపడ్డారు. అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చి ప్రజల జీవితాలను నాశనం చేశారని నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని నమ్మించి మోసం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ మండల ఇన్చార్జి జడ్పిటిసి సభ్యులు



తమ్మిశెట్టి బాలయ్య మండల ఇన్చార్జ్ జయ రామిరెడ్డి, హరి ప్రసాద్ రెడ్డి, ఎల్లారెడ్డి, - మాడిశెట్టి శివ, కౌన్సిలర్లు మహమ్మద్ అలీ, పెద్దన్న పాడు సాంబశివరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మండల కన్వీనర్లు వాటి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫిర్యాదులపై సత్వరం స్పందించాలి

## ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్



కడప - మేజర్ న్యూస్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ప్రజలు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్ పోలీసు అధికారులను ఆదేశించారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదు దారులతో ఎస్పీ స్వయంగా మాట్లాడి, వారి సమస్యను విని, సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. సమస్యలను పరిష్కరించాలని సూచించారు. 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని ఎస్పీ సూచించారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులకు సిబ్బంది సహాయం చేసి ప్రశాంతంగా తమ సమస్యను వివరించడానికి సహాయం చేశారు. కార్యక్రమంలో డి.టి.సి డి.ఎస్పీ అబ్దుల్ కరీం, మహిళా పి.ఎస్ డి.ఎస్పీ రమాకాంత్ పాల్గొన్నారు.

# హైదరాబాద్ రవీంద్రభారతిలో విశ్వజ్యోతి స్కూల్ విద్యార్థుల సత్కార వేడుక




జమ్మలమడుగు మేజర్ న్యూస్ :కడపలో ఫిబ్రవరి నెల 16 న నిర్వహించినటువంటి జాతీయ స్థాయి ఒలింపియాడ్ హంట్ పోటీల్లో జమ్మలమడుగు పట్టణంలోని విశ్వజ్యోతి స్కూల్ విద్యార్థులు (1) వి. హరిజిత్ జాతీయ స్థాయిలో 7 వ ర్యాంక్,(2) బి. రామచంద్రిక రాష్ట్ర స్థాయిలో 6 వ ర్యాంక్ సాధించారు.ఈ సందర్భంగా వీరికి మార్చి 9 న హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో అభినందన కార్యక్రమం జరిగినదని పాఠశాల కరెస్పాండెంట్ మారెడ్డి పత్రికా ముఖంగా తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పరిమళ మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థులు జాతీయ , రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించడం ఆనందంగా ఉందని తెలిపారు. పాఠశాల మేనేజ్మెంట్ ఆనంద్‌రెడ్డి, జయప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ విశ్వాజ్యోతి స్కూల్ విద్యార్థులు రాబోయే రోజుల్లో మరిన్ని పోటీ పరీక్షలలో పాల్గొని తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా వి. హరిజిత్, బి.రామచంద్రిక లకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కిరణ్, వైస్ ప్రిన్సిపల్స్ శ్రీనివాసరెడ్డి, కుబ్రా, పిఈటి సంజీవ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అరెస్టులు, నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరు

## 42 రోజుల సమ్మె కాలంలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి




2025 మార్చి10వ తేదీ నాడు ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) బద్వేల్ ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో గత సంవత్సరం నిర్వహించిన 42 రోజుల రాష్ట్ర వ్యాప్త సమ్మె సందర్భంగా ప్రభుత్వం అంగీకరించిన వాగ్దానాలను అమలు చేయాలని నేడు విజయవాడలో నిర్వహించ తలపెట్టిన మహా ధర్నా కార్యక్రమాన్ని విచ్ఛిన్నం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అరెస్టులు ,నిర్బంధాల ద్వారా తీసుకున్న చర్యలను నిరసిస్తూ రెవిన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం ఆర్డీవోకి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె.నాగేంద్ర బాబు, అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్టు గౌరవ అధ్యక్షురాలు కె. సుభాషిని మాట్లాడుతూ.... అంగన్వాడి సమస్యల పరిష్కారం కోసం నేడు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన మహా ధర్నా కార్య క్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అరెస్టులు నిర్బంధాల ద్వారా అణచివేయాలనుకోవడం దుర్మార్గకరమైన చర్య అని, శాంతియుతంగా విజయవాడకు వెళుతున్న అంగన్వాడీ కార్యకర్త లను రైల్వే స్టేషన్లు, బస్టాండ్లలలో అరెస్టులు చేయడం అనైతిక చర్యఅని, అరెస్టులు నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరని అన్నారు.డిమాండ్ల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో రానున్న కాలంలో మరో దీర్ఘకాలిక పోరాటానికి సన్నద్ధం కావాల్సి వస్తుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఇరుపోతు ఓబులేసు, పట్టణ నాయకులు షేక్ మస్తాన్ షరీఫ్, రూరల్ నాయకులు ముడమాల ఓబుల్‌రెడ్డి, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ బద్వేల్ ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి ఆర్.హుస్సే నమ్మ, ప్రాజెక్టు నాయకురాళ్లు కళావతి, జయప్రద, రత్నమ్మ,కె.వి. సుభాషిని, విజయమ్మ,వాణి, సరోజ, వసంతమ్మ,లక్ష్మీ నరసమ్మ, శారదా, సుబ్బమ్మ, అనురాధ, సులోచన, లక్షుమ్మ, భారతి, సుధ, ప్రభావతి, సీయోను కుమారి, క్రిష్ణవేణి పాల్గొన్నారు.

# పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గపు చర్య

వేంపల్లె మేజర్ న్యూస్:అంగన్వాడి కార్యకర్తలను చలో విజయవాడ వెళుతుంటే పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గపు చర్య అని వేంపల్లిలోని అంగన్వాడీలు పేర్కొన్నారు. సోమవారం పోలీసులు అడ్డుకోవడానికి నిరసనగా మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. అనంతరం తాహసిల్దార్ హరినాథ్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం అందించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం 26 వేలకు పెంచాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో నెలకు 18వేలు రూపాయలు ఇస్తున్నారని...కానీ ఏపీలో రూ11,5000 మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. అంగన్వాడీలు చలో విజయవాడకు వెళుతుంటే పోలీసులు



ఎక్కడ వారిని అక్కడ అడ్డుకొని అక్రమ అరెస్టులు చేస్తున్నా రని వాటిని ఆపాలన్నారు. కార్యక్రమంలో అంగనవాడి కార్యకర్తలు సరస్వతి, శైలజ, నాగేశ్వరి, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు వేసవిలో వసతులు కల్పించాలి: సిపిఐ

కలసపాడు:మేజర్ న్యూస్: ఇటీవల సూర్య భగవానుడు మండుతున్నఅతి తీవ్రమైన ఎండలుముదురుతున్నప్పటికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీపథకంలో కూలీల పట్లదృష్టి నిలిపి వారి అవసరాలను దృష్టిలో ఉంచుకొని వేసవికాలం పూర్తయ్యే వరకు ఉపాధి కూలీలు చేస్తున్న పని దగ్గర నీడ కల్పించడం త్రాగునీరు అందించడం ఏవైనా ప్రమాదాలు అనారోగ్య పరిస్థితి ఏర్పడితే అందుకు సంబంధించిన ప్రథమ చికిత్స చేయించే ఏసునుపాటు ప్రభుత్వం కల్పించిందని వాటిపై ఉపాధి హామీ మండల అధికారులు గానీ ఎపిఓ టెక్నికల్ అసిస్టెంట్లు. ఫీల్డ్ అసిస్టెంట్లు బాధ్యతలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కలసపాడు మండలంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కూలీల పట్ల వివక్ష సూపుతున్నారని కలసపాడు మండల సిపిఐ కార్యదర్శి గుడిమే సునీల్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్రజల శ్రేయస్సు కోసం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా కోసం ఏర్పాటుచేసిన విధి విధానాలకు వ్యతిరేకంగా ఉపాధి సిబ్బంది వ్యవహరించడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వేసవిలో తాగటానికి నీరు ఎండ వేడి నుండి ఉపశమనం కోసం నీడ ఏర్పాటు చేయాల్సి ఉండగా ఏ గ్రామంలో కూడా అలాంటివి చేపట్టకపోవడం ప్రభుత్వ నియమ నిబంధనలు ఉల్లంఘించడం ఉపాధి అధికారులకు తగునా అని ప్రశ్నించారు ఇప్పటికైనా గ్రామీణ ప్రాంతాలలోని పేదలకు ప్రభుత్వం నుండి వచ్చే అన్ని విధాల




రాయితీలను వారు పొందే విధంగా వారికి సమావేశాల్లో తెలియజేయాల్సిన అధికారులు కూలీల పట్ల వివక్ష చూపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న వేసవిని ఎంతో జాగ్రత్తగా ఎదుర్కొని పేదలు కూలీలు పనులు చేసుకునేందుకు ప్రభుత్వ యంత్రాంగం ఉపాధి సిబ్బంది కూలీల పట్ల దయ చూపించి విధులను సక్రమంగా నిర్వహించాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నామని ఆయన కోరారు పరిస్థితులు ఇలాగే ఉంటే జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఉపాధి కూలీల సమస్యల పై జిల్లా రాష్ట్ర ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పేదలకు న్యాయం చేసే బాధ్యత మేము తీసుకొని కూలీల హక్కుల కోసం పోరాడుతామని ఆయన పేర్కొన్నారు.

# యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## పోస్టర్లను ఆవిష్కరించిన వైయస్ మనోహర్ రెడ్డి వైకాపా నాయకులు

పులివెందుల మేజర్ న్యూస్ ఈనెల 12వ తేదీ వైకాపా పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు యువత పోరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వర ప్రసాద్, మాజీ చైర్మన్ చిన్నప్ప, పట్టణ కన్వీనర్ గంగాధర్ రెడ్డి, వైసిపి రాష్ట్ర నూర్ భాషా సంఘ అధ్యక్షుడు రసూల్, బాబు రెడ్డి, సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కౌన్సిలర్ కోడి రమణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పట్టణం లోని జగన్ క్యాంపు కార్యాలయంలో యువత పోరు పోస్టర్ల ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గంలోని వైకాపా నాయకులు తరలిరావాలని పిలుపు నిచ్చారు. విద్యార్థుల తల్లిదండ్రులకు మద్దతుగా సర్కార్‌పై యువత పోరు , విద్యా దీవెన, వసిది దీవెన విడుదల చేయాలని కోరుతూ12వ తేదీ ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్లో కలెక్టర్కు వినతి పత్రాలు అందజేసే కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరు కావాలన్నారు. ఎన్నికలకు ముం దు ఇచ్చిన హామీలను చంద్రబాబు నాయుడు నెరవేర్చడంలో విఫలమ య్యారన్నారు. సూపర్




సిక్స్ పథకాలు అట్టర్‌ప్లాప్ అయ్యాయి అన్నారు. కార్యక్రమంలో మాజీ వైస్‌చైర్మన్ సర్వోత్తమ్ రెడ్డి,కోళ్ల భాస్కర్, వీరారెడ్డి, శ్రీరాములు, జస్వంత్ రెడ్డి, రాజేష్ యువసేన, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూమిరెడ్డి శ్రీనాథ్ పై కేసు నమోదు

వేంపల్లి మేజర్ న్యూస్: దూరదర్శన్ రిపోర్టర్ భూమి రెడ్డి శ్రీనాథ్ రెడ్డి పైన వేంపల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయినట్టు సిఐ సురేష్ రెడ్డి తెలిపారు. ఆదివారం రాత్రి పోతి రెడ్డి శివకు పోన్ చేసి బెదిరించాడని సామాజిక మాధ్యమాల్లో అసభ్య సందేశంతో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారని శివ పిర్యాదు చేశారు. శివ పిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు సీఐ సురేష్ రెడ్డి తెలిపారు. గతంలో కూడా భక్కన్నగారి పల్లికి చెందిన ఓ అమ్మాయి విషంలోనూ తనను వేధిస్తున్నాడని పోలీసులకు పిర్యాదు చేయడంతో ఇతని పైన ఫోక్సో కేసు నమోదు అయింది.

# 28న ఛలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతం చేయాలి




వేంపల్లె మేజర్ న్యూస్:భవన నిర్మాణ కార్మికులకు హక్కుల కోసం ఈనెల 28న చేపట్టిన ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో ఎఐటియుసి ఆధ్వర్యంలో చేపట్టిన ఛలో ఢిల్లీ కార్యక్రమం గోడ పత్రికలను జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సంక్షేమ బోర్డులు తరహాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా సంక్షేమ బోర్డులో పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్స్ ను వెంటనే విడుదల చేయాలని కోరారు. భవన నిర్మాణ ఇతర నిర్మాణ రంగంలో పని చేస్తున్న కార్మికులు అనేక సమస్యలతో జీవితాలు గడుపుతున్నారని చెప్పారు. పని భద్రత, ఆరోగ్య భద్రత, ఆహార భద్రత లేక దుర్భరమైన జీవితాలు సాగిస్తున్నారని చెప్పారు. కేంద్ర కార్మిక సంఘాలు అయిదు దశాబ్దాలు సుధీర్ఘ పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టం 1996 ను తెచ్చిందని చెప్పారు. చట్టం అమలుకు సుప్రీం కోర్టులో తీర్పునిస్తూ కార్మికులకు పని, ఆరోగ్య, ఆహార భద్రత కల్పించాలని, సహజ మరణం, ప్రమాద మరణం,ప్రమాదంలో అంగ వైకల్యం సంభవిస్తే ఆదుకోవాలని తీర్పు ఇచ్చిందని చెప్పారు. అలాగే గత రాష్ట్ర ప్రభుత్వాలు నిధులను ప్రభుత్వ అవసరాలకు దారి మళ్లించుకుని సంక్షేమ బోర్డును గాలికి వదిలేయటం జరిగిందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు గడుస్తున్నప్పటికీ సంక్షేమ బోర్డు అమలు చేయకపోవడం అత్యంత బాధాకరమన్నారు. మార్చి 28న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున తరలి రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ,ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏసోబు, జిల్లా కోశాధికారి మన్నెం. నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు చల్ల.బాలాజీ,నగర నాయకులు,దస్తగిరి మండల అధ్యక్షుడు,కిట్టయ,ఖాసి,భాషా, వెంకటేష్,సంటెన్న పాల్గొన్నారు.

# అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వద్దు

## జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్



కడప - మేజర్ న్యూస్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సభ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారి నే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. తొలుత జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ పిజిఆర్ఎస్ దరకాస్తు లపై ఆయా జిల్లా అధికారులతో సమీక్షించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని పరిశీలిస్తే.. ఖాజీపేట నండిపాడుకు చెందిన లింగారెడ్డి రవనమ్మ ఎన్టీఆర్ వితంతు పెన్షన్ మంజూరు చేయాలని అభ్యర్తించారు. చింతకొమ్మదిన్నె మండలం అంగడి వీధికి చెందిన వి.ఆర్. శుభాషనమ్మ తన భర్త ఏపీఎస్ ఆర్టీసీ లో పని చేస్తూ 1999 సంవత్సరం మరణించారని, కారుణ్య నియామకం కింద పిల్లలకు ఉద్యోగం మంజూరు చేయాలని కోరారు. కాశీనాయన మండలం వారికుంట్ల గ్రామానికి చెందిన పి. నాగమ్మ సర్వే నెం. 140లో 0.40 సెంట్లు స్థలం కలదని, అందులో తన ఇంటి స్థలం కు సర్వే చేయించి హద్దులు చూపే వరకు పక్కవారు నిర్మాణం నిలుపుదల చేయించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, డీఆర్డీఏ, మెప్మా పిడిలు ఆనంద్ నాయక్, కిరణ్ కుమార్, ఎస్డీసి వెంకటపతి, శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంకమ్మ తల్లిని దర్శించుకున్న భూపేష్ సుబ్బరామిరెడ్డి



యర్రగుంట్ల మేజర్ న్యూస్ పట్టణ పరిధిలోని నడివురు లో వెలసిన శ్రీ మహా అంకమ్మ తల్లి (పార్వతి అమ్మవారు) సోమవారం తెలుగుదేశం పార్టీ జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్చార్జ భూపేష్ రెడ్డి దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం తీర్థప్రసాదా లు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అంకమ్మ ఆలయ నిర్మాణం అద్భుతంగా ఉందని ప్రశంసించారు. అనంతరం మెయిన్ బజార్ లో ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన శ్రీ వాసవి కళానిమండపం ప్రారంభత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఆర్య వైశ్యులు శాంతి కాముకులని, సేవా గుణం కలిగిన వారని అన్నారు. వారి సేవలు మరింత విస్తతం చేస్తూ యర్రగుంట్ల పరిసర ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం అన్ని సామాజిక వర్గాల ప్రజ లకు అందుబాటులో ఉండేలా కళ్యాణ మండపం నిర్మించడం అభినందనీ యమన్నారు. కల్యాణ మండపం నిర్మాణానికి కషి చేసిన వారందరినీ సంఘ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కె. శ్రీనివాసులు రెడ్డి, భయపు రెడ్డి, తుపాకుల పవన్ కుమార్ రెడ్డి, కత్తి ప్రతాప్ రెడ్డి, రవి రెడ్డి, బాలాజీ, అశోక్, నాగేష్, కైలాస్, పవన్ కుమార్, సుమన్, సుదర్శన్ పాల్గొన్నారు.

# పిల్లల్ని కనమని చంద్రబాబు చెప్పడం విడ్డూరం

## పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్కువ మంది పిల్లల్ని కనమని పదేపదే చెప్పడం విడ్డూరం, హాస్యాస్పదమని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే ప్రపంచంలో అధిక జనాభా వున్న దేశాలలో భారత దేశం మొదటి స్థానంలో వుందన్నారు. ప్రపంచంలో 242 దేశాలు వున్నట్లు చెప్పారు. ప్రపంచ జనాభా 809 కోట్లు ఉందన్నారు. ఇందులో మన దేశ జనాభా 144 కోట్లు అన్నారు. చైనా జనాభా 142 కోట్లు, అమెరికా జనాభా 34 కోట్లు ఉందన్నారు. ప్రపంచ జనాభాలో 18 శాతం మన దేశంలో వున్నట్లు చెప్పారు. ప్రపంచ విస్తీర్ణంలో మన దేశ విస్తీర్ణత 2.41 శాతం మాత్రమే అన్నారు. జన సాంద్రత కూడా మన దేశం లో ఎక్కువ అన్నారు. ప్రపంచంలో ఎక్కువ మంది నిరుద్యోగులు, నిరుపేదలు, నిరక్ష రాశు ృలు ఉన్నది భారత్ లోనే అన్నారు. ఆకలి చావులు ఎక్కువగా వుండేది కూడ మన దేశంలోనే అన్నారు. ఉన్న యువతకే ఉద్యోగాలు, ఉపాధి దొరకడం లేదని విమర్శించారు. మద్యం, డ్రగ్స్, గంజాయికి బానిసలై యువత తల్లి దండ్రులకు భారమై అసాంఘిక శక్తులు గా తయారు అవుతున్నట్లు చెప్పారు. జపాన్, దక్షిణ కొరియా దేశాలను చూచి భారత్ లో కూడా జనాభా పెరగాలనుకోవడం సమంజసం కాదన్నారు. జపాన్ జనాభా 12 కోట్లు, దక్షిణ కొరియా జనాభా 5 కోట్లు కాగా మన దేశ జనాభా 144 కోట్లు అన్నారు. మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా యువత కు ఉద్యోగాలు, ఉపాధి కల్పించాలని కోరారు. అంతవరకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అమ్మకు అన్నం పెట్టని ప్రబుద్ధుడు పిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తా అన్నట్లుంది ముఖ్యమంత్రి చంద్ర బాబు తీరు అన్నారు. ఉన్న యువతకు ఉద్యోగాలు, ఉపాధి కల్పించే లేరు గాని ఎక్కువ మంది పిల్లల్ని కానాలని చెప్పడం శోచనీయం అన్నారు.

# అవినీతి అధికారులను అందలం ఎక్కించవద్దు

## భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్



వేంపల్లె మేజర్ న్యూస్ :వేంపల్లి గ్రామ పంచాయతీలో అవినీతి అధికారులను అందలం ఎక్కించవద్దని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్ అన్నారు. ఈ మేరకు కడపలో జిల్లా పంచాయతి అధికారి రాజ్యలక్ష్మిని కలసి వినతిపత్రం ఇచ్చారు అనంతరం మాట్లాడుతూ 2019-2022మధ్య కాలంలో జరిగిన పంచాయితీ కార్యాలయంలో ఇష్టాను సారం ప్రజల వద్ద పన్నులు వసూలు చేసి ప్రభత్వానికి జమ చేయకుండా తమ స్వంతానికి 76లక్షల రూపాయలు పై చిలుకు మొత్తాన్ని వాడుకున్నట్లు తెలిపారు. అవినీతికి పాల్పడినాడనే నేపథ్యంలో జూనియర్ అసిస్టెంట్ ను డిప్యూటేషన్ మీద పోరుమామిళ్ల కు బదిలీ చేస్తే అక్కడ కూడా అవినీతికి పాల్పడి తిరిగి వేంపల్లికి వచ్చి 20నెలలుగా ఏపని చేయకుండా జీతం తీసు కుంటున్న అధికారిపై చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు. అవినీతి ఆరోపణలు లేని సమర్ధవంతమైన అధికారులను గ్రామ పంచాయతీలో నియమించి అభివృద్ధికి సహకరించాలని కోరగా అన్నిరకాలగా పంచా యతీ అభివృద్దే ద్యేయంగా పని చేసే వాళ్లనే నియమిస్తామని హామీ ఇచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు కె.రామచంద్రారెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపా ధ్యక్షుడు మునగల చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# రైతు సేవా కేంద్రాన్ని తనిఖీ చేసిన సహాయ వ్యవసాయసంచాలకులు





బద్వేల్ రూరల్ మేజర్ న్యూస్ బద్వేల్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని బద్వేల్ మండలం తిప్పన పల్లి రైతు సేవా కేంద్రం ను ఎం నాగరాజ సహాయ వ్యవసాయ సంచాలకులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలోని రిజిస్టరు లను పరిశీలించి రబీలో నీ ఈ పంట నమోదు రైతుల జాబితా ప్రదర్శించి రైతులకు ఈ పంట నమోదుపై అవగాహనవివరించారు.ప్రభుత్వ పథకాలు మరియు సబ్సిడి పై వ్యవసాయ పని ముట్లు సైతం పొందాలంటే ఈ పంట నమోదు త ప్పని సరిఅన్నారు.కావున ప్రతి రైతు తప్పని సరిగా సాగు చేసిన ప్రతి పంటను, ప్రతి ఏకరా గాఈ పంట నమోదు చేసుకోవాలి అలాగే గ్రామ సభ లు నిర్వహించి రైతుల పేర్లు చదివి సందేహాలను నివృత్తి చేయడం సిబ్బంది బాధ్యత అన్నారు. మార్చి 22 తేదీన తుది జాబితా ప్రదర్శించి రైతులకు ధ్రువీకరణ పత్రం కూడా అంద జేస్తారు.అనంతరం బొంత గోపిరెడ్డి అనే రైతు పెసర పంటను పరిశీలించి బూడిద తెగులు, ఆకు మచ్చ తెగులు ఉధృతి గమనించి నివారణకు హే క్షా కొనజోల్ అనే తెగులు మందును లీటర్ నీటికి 2 మిల్లీ లీటర్లు చొప్పున కలిపి పిచికారి చేయాలి అని సూచించడం జరిగింది.వరి కోత అనంతరం వేసవిలో పెసర మినుము సాగునుచేపట్టాల్సిందిగసూచించారు. 365 రోజుల పంటల సాగు ప్రాధాన్యత ను తెలియ చేస్తామన్నారు. అనంతరం పుట్టయ పల్లి రైతు సేవా కేంద్రం నీ సందర్శించి అనంతరం కార్యాలయంలోని రిజిస్టర్ లను పరిశీలించడం జరిగింది. రైతుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, రైతుల విశిష్ట గుర్తింపు సంఖ్య జారీ పై పురోగతిని సమీక్షించడం జరిగింది.ప్రతి రైతుకు గుర్తింపు సంఖ్య తప్పని సరి అని తెలిపారు. రైతులకు అవసరమైన అన్ని రకాల ఎరువులు అందుబాటులో వుంచాలి అన్నారు. రైతులకు అన్ని రకాల సేవలు రైతు సేవా కేంద్రంలో లభిస్తాయి.

# అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయండి



యర్రగుంట్ల మేజర్ న్యూస్ పట్టణంలోని అంబేద్కర్ నగర్ కూడలిలో భారత రాజ్యాంగ నిర్మాత ఆయన డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని స్థాపించాలని కోరుతూ జనసేన కోఆర్డినేటర్ దేరంగుల జగదీష్ ఆదేశాల మేరకు జనసేన సీనియర్ నాయకుడు వై. ప్రసాద్ మున్సిపల్ కమిషనర్ శేషపాణికి వినతిపత్రం అందజేశారు. అందరికీ ఓటు హక్కు కల్పిం చడం లో ఆయన లేని కృషి అమోఘం అన్నారు. కార్యక్రమంలో జమ్మలమడుగు జై భీమ్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమస్యల పైన శాంతియుత ఆందోళనకు వెళు తున్న వారిని నిర్బంధించడం దుర్మార్గం

## సిపిఐ కమలాపురం ఏరియా కార్యదర్శి పి.చంద్రశేఖర్



**కమలాపురం, మేజర్‌న్యూస్:** దేశంలో మాతా శిశు మరణాలను తగ్గించడానికి గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు సేవ చేస్తున్న అంగన్వాడీ వర్కర్లు మరియు హెల్పర్ల సమస్యల పైన పాలక ప్రభుత్వాలు నియంతృత్వ ధోరణికి వ్యతిరేకంగా నేడు విజయవాడలో కార్మిక సంఘాల నేతృత్వంలో తలపెట్టిన మహా ధర్నాకు వెళుతున్న అంగన్వాడీ వర్కర్లను హెల్పర్లను రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధించి ఇబ్బందులకు గురి చేయడం సరైనది కాదని దీన్ని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తీవ్రంగా ఖండిస్తుందని సిపిఐ కమలాపురం ఏరియా కార్యదర్శి పి చంద్రశేఖర్ అన్నారు కమలాపురంలో విలేకరులతో మాట్లాడుతూ దశాబ్దాలుగా ప్రభుత్వాలు మారుతున్న అంగన్వాడీల ఈతి బాధలు మారడం లేదని గ్రామీణ ప్రాంతాల్లో పేద మహిళలకు పిల్లలకు పౌష్టికాహారాన్ని అందిస్తూ పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పిస్తూ గ్రామీణ ప్రాంతాల్లోని పేద మధ్యతరగతి కుటుంబాలకు బాసటగా నిలుస్తున్న సేవలందిస్తున్న అంగన్వాడీలు పట్ల ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణి సరికాదని గత ఐదు సంవత్సరాల క్రితం అధికారంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల ముందు అంగన్వాడీలు చేసిన ఆందోళనలో 12 డిమాండ్ల పరిష్కారానికి చొరవ చూపుతామని హామీ ఇచ్చి దాన్ని అమలుకు నోచుకోకపోవడంతో ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు వాగ్దానం చేసిన విధంగా అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీలకు సమస్యల పరిష్కారం వైపున అడుగులు వేస్తామని అంగన్వాడీల సమస్యలు న్యాయమైన సమస్యలని చెప్పిన చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ ఇరువురు కూడా అంగన్వాడీల సమస్యల పరిష్కరించకపోగా అడగడానికి ప్రయత్నం చేస్తే పోలీసు బలగాలతో నియంతృత్వ ధోరణికి పాల్పడుతూ అక్రమంగా ఎక్కడికక్కడ అంగన్వాడీలు నిర్బంధించి ఇబ్బందులకు గురి చేయడం సిగ్గుచేటు అన్నారు ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలను అమలు చేయాలని అడగడం అంగన్వాడీ చేసిన తప్పు అని ఆయన ప్రశ్నించారు అంగన్వాడీలకు పని వారం తగ్గించాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సుప్రీంకోర్టు సూచన మేరకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యంతో పాటు సెల్ ఫోన్ లో యాప్ బాధలు తగ్గించి పనిభారాన్ని తగ్గించాలని తదితర న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అంగన్వాడీలు ఆందో ళనకు దిగితే అధికారం దుర్వినియోగానికి పాల్పడుతున్నటువంటి కూటమి ప్రభుత్వానికి ఇది సరికాదన్నారు. తక్షణం అంగన్వాడీల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేయాలని ఆ వైపున అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని లేనిపక్షంలో మరింత ఆందోళన ఉద్ధృతం చేయాల్సి వస్తుందని గతంలో చంద్రబాబుకు అంగన్వాడీల ఉద్యమం కొత్తేమీ కాదని గతంలో అనుభవాలు ఉన్నాయని వాటిని మరో మారు గుర్తు చేసి నష్టపోకుండా చూడాలని అన్నారు.

# ఉపాధి పనులు వాయిదా వేయాలి

## అధికారులకు వినతిపత్రం అందించిన రైతులు



రాజుపాళెం, మేజర్‌న్యూస్ : వ్యవసాయ పనులు ఉన్నందువల్ల జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు కొద్ది రోజులు నిలిపివేయాలని మండల కేంద్రమైన రాజుపాళెం గ్రామ రైతులు మండల అధికారులకు సోమవారం వినతి పత్రం అందజేశారు పత్తి కొర్ర నువ్వులు మిరప పంటలు కోత దశలో ఉన్నాయని కూలీలు దొరక్క అగచాట్లు పడుతున్నామని ఇ పి అర్ డి షాకిర్ అలీఖాన్ ఉపాధి హామీ పథకం ఏపీవో లక్ష్మీనారాయణకు రైతులు వినతి పత్రం అందించారు మార్చి నెలకి వరకు వ్యవసాయ పనులు పూర్తి చేసుకుంటామని తెలిపారు అంతవరకు ఉపాధి హామీ పథకం పనులను నిలుపుదల చేయాలని కోరారు.

# కాశీ మహా పాదయాత్ర పూర్తిచేసిన ఎంవీ శేషయ్య స్వామి బృందం



**పులివెందుల.మేజర్‌న్యూస్:** పులివెందుల నియోజకవర్గం తొండూరు మండలం మడూరుకు చెందిన ఎంవీ శేషయ్య స్వామి బృందం కాశి మహా పాదయాత్రను పూర్తి చేశారు. వారు36 రోజుల్లో పులివెందుల నుంచి వారణాసికి మహా పాదయాత్ర పూర్తి చేశారు.దాదాపు 1675 కిలోమీటర్లు నడిచి ఈ పాదయాత్రని వారు దిగ్విజయంగా పూర్తి చేశారు. ధర్మ రక్షణ ,దేశ రక్షణ, మానవాళి సంరక్షణ, సర్వేజనా సుఖినోభవంతు అన్న నినాదంతో కాశీకి మహా పాదయాత్ర ప్రారంభించిన స్వామి బృందం అనుకున్న గమ్యాన్ని చేరుకున్నారు. పులివెందుల శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో ఫిబ్రవరి ఒకటో తేదీన ఉదయం కాశీ మహా పాదయాత్ర బృంద సభ్యులు పూజలు నిర్వహించారు. అనంతరం యాత్రకు శ్రీకారం చుట్టారు. పులివెందుల నుంచి కాశీ మహా పాదయాత్ర ప్రారంభించిన ఈ బృందంలో ఎం వి శేషయ్యతో పాటు కసునూరు గ్రామానికి చెందిన శివయ్య సాంబయ్య శివారెడ్డి, ఇరగం రెడ్డి వేణుగోపాల్ రెడ్డిలు పాల్గొన్నారు. అయితే మధ్యలో వీరికి మరికొందరు పాదచా రులు తోడయ్యారు. వారందరూ సంఘీభావంగా కొన్నాళ్లపాటు నడి చారు. కానీ పాదయాత్ర మార్గదర్శకులు ఎంవీ శేషయ్య, శివయ్య సాంబశివారెడ్డిలు ఇరువురే 36 రోజులపాటు నడచి ఈ పాదయాత్రను పూర్తి చేశారు. ఈనెల 8వ తేదీ నాటికి వారు కాశీ మహా క్షేత్రం చేరు కొని కాశీ విశ్వేశ్వరుని సందర్శించి పూజలు నిర్వహించారు. ప్రస్తుతం వారు కాశీలో విశ్వాసం సన్నిధిలో ఉన్నారు. త్వరలో వారందరూ పులి వెందులకు రానున్నారు. కాశీ మహా పాదయాత్ర పూర్తి అయిన సందర్భంగా ఎం.వి.శేషయ్య మాట్లాడుతూ ఆ పరమే శ్వరుని కృప వల్ల తాము ఎలాంటి ఆటంకాలు లేకుండా కేవలం 36 రోజుల్లో ఈ పాదయాత్రను పూర్తి చేసేందుకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# జ్యోతిక్షేత్రంలో కూల్చివేతలు .. ఆర్తులు అన్నార్తుల అర్తనాదాలు ..





**కాశినాయన, మేజర్‌న్యూస్** : బద్వేలు నియోజకవర్గంలో నల్లమల అటవీ ప్రాంతంలో ఉన్న అవధూత కాశి నాయన సత్రం జ్యోతి క్షేత్రంలో దశాబ్దాలుగా అన్నదాన సేవలు కొనసాగుతున్నాయి. అన్నదానమే అక్కడ భగవత్స్వరూపం..! అందుకే ఆర్తులకు అన్నార్తులకు ఇంత గూడు ఇచ్చి కడుపునిండా అన్నం పెట్టే అన్నపూర్ణగా ఆ ఆశ్రమాన్ని కొనియాడుతుంటారు. మరి మానవసేవయే మాధవసేవగా కొనసాగుతున్న ఆశ్రమంపై కూల్చివేతలెందుకు? టైగర్ జోన్ నిబంధనలు కారణమైతే నల్లమల అటవీ ప్రాంతంలో అనేక చెంచు పెంటలు... గ్రామాలు...ఆలయాలు...రహదారులు అన్నీ కూడా టైగర్ జోన్ పరిధిలోనే ఉన్నాయి...! తెలుగు రాష్ట్రాల్లోని పాలమూరు, కర్నూలు, గుంటూరు, ప్రకాశం,, కడప జిల్లాలలో విస్తరించి ఉన్న నల్లమల అడవుల్లో సలేశ్వరం , మల్లెలతీర్థం, లొద్ది మల్లన్న, వంటి ఏడాదికి ఒక్కసారి మాత్రమే దర్శించుకునే తీర్థాలను పక్కకు పెడితే.. శ్రీశైలం , అహోబిలం, నెమలి గుండ్ల రంగనాథ స్వామి , వంటి మొదలగు దేవాలయాలను భక్తులు నిత్యం దర్శించుకుంటారు. ఈ ఆలయాలకు వెళ్తున్నప్పుడు దారి పొడవునా టైగర్ జోన్ అభయారణ్యం హెచ్చరికలు వినిపిస్తుంటాయి. అంటే టైగర్ జోన్ లోనే వేల కిలోమీటర్లు రహదారులు విస్తరించి ఉన్నాయి కదా!? నిత్యం రాకపోకలు జరుగుతూనే ఉన్నాయి కదా..? మరి 25 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఒక్క కాశిరెడ్డి నాయన ఆశ్రమం మాత్రమే టైగర్ జోన్ అది కిందికి వస్తుందని కూల్చివేతలు జరపడం వెనక మర్మమేమిటి ? జీవ కారుణ్యం కోసమే కూల్చివేతలు జరిగితే, ఎన్ని దేవాల యాలు.. ఎన్ని రహదారులు....ఎన్ని చెంచు పెంటలు. తొలగింపబడాలి? జీవకారుణ్యంలో పశుపక్షాదులతో పాటుగా అనాథలు కూడా ఉండటం మానవీయ ధర్మం...! మరి ఈ ధర్మం కాశీరెడ్డి నాయన ఆశ్రమంలో ఎందుకు కాలరాయబడుతున్నది? ఎండోమెంట్ పరిధిలో ఉన్న ప్రాచీన లక్ష్మీనరసింహస్వామి ఆలయం సమీపంలో దాదాపు 25ఎకరాల విస్తీర్ణంలో ఉన్న కాశీనాయన సత్రం , ఆలయం, టైగర్ జోన్ పరిధిలో ఉందంటూ గతంలో అటవీ అధికారులు ఉత్తర్వులు జారి చేశారు. స్థానిక పార్లమెంటు సభ్యులు అవినాష్ రెడ్డి అధికారులకు నచ్చ చెప్పి, క్షేత్రం కోసం అటవీభూమి ఎంత ఉపయోగించుకున్నారో, అంతకు రెండింతలు ప్రైవేటు భూమి టైగర్ జోన్ కిందికి అప్ప జెప్పాలని రాజీ చేసుకున్నారు. ఇదిలా ఉండగా తాజాగా నేషనల్ గ్రీన్ ట్రిబునల్ నుండి ఈ ప్రాంతాన్ని ఖాళీ చేయాలని నోటీసులు జారీ అయ్యాయి. ఈ క్రమంలో ఖాళీ చేయించడానికి వచ్చిన ఫారెస్ట్ అధికారులను స్థానిక గ్రామల ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున అడ్డుకుని ఆందోళనకు దిగారు.

**దయచేసి ఈ క్షేత్రంపై వివక్ష వద్దు... కక్ష అంతకన్నా వద్దు....**

అనాథలు ఎందరో అక్కడ ఆవాసం ఉంటున్నారు. దయచేసి వారి గోడు వినండి...గూడు చెదర నివ్వకండి. నేను దేవుడు కాదు, నన్ను మొక్క వద్దు, మానవ సేవ చేసుకోండి అని కాశిరెడ్డి నాయన నిత్యం చెప్పేవాడు. అయినా భక్తులు వినిపించుకోలేదు. మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి మొదలుకొని ఎందరో రాజకీయ నాయకులు కాశిరెడ్డి నాయన భక్తులు..



# ఎల్లవేళల ప్రజాసేవలో ఉండాలి జడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య

**కడప మేజర్‌న్యూస్:** కడప నగరం కాగితాల పెంటలో ఆంధ్రప్రదేశ్ బహుజన సంక్షేమ సంఘం కార్యాలయం ప్రారంభించడం జరిగింది . ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా జడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య హాజరై మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అందెల బాల ఓబయ్య ను ఎల్లవేళలా ప్రజాసేవలో ఉండాలని, అలాగే ప్రజల సమస్యలపై పోరాడుతూ అండగా ఉండాలని కోరారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు అందెల బాల ఓబయ్య మాట్లాడుతూ ప్రజల సమస్యలపై ఆఫీసు అందుబాటులో ఉండాలని కడప నగరంలో పెట్టడం జరిగిందన్నారు. ప్రజలకు ఏ సమస్యలు వచ్చినా ఆఫీసులో అందుబాటులో ఉంటానని అన్నారు. అలాగే 2018 సెప్టెంబర్ 14న రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టించిన పెరుమాళ్ళ ప్రణయ్ పరువు హత్య కేసులో నల్గొండ జిల్లా ఎస్సీ ఎస్టీ రెండో అదనపు కోర్టు ఎ టు సుభాష్ శర్మకు ఉరిశిక్ష, మిగిలిన వారికి జీవిత ఖైదు ఊదించడం పట్ల బహుజన సంక్షేమ సంఘం హర్షం వ్యక్తం చేసింది. ఈ కోర్టు తీర్పు మరొకసారి పరువు హత్య చేస్తే ఎంతటి వారైనా శిక్ష తప్పదని అలాగే చట్టం ముందు అందరూ సమానమే అని విశ్వాసం నమ్మకం కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు విజయ రాణి, ఎల్లటూరు ఎంపీటీసీ నాగమల్లారెడ్డి, నల్లగారిపల్లె ధనుంజయ రెడ్డి, నాగపల్లె సర్పంచ్ మల్లేష్, లారెన్స్, రామయ్య, సూరి, చీమలపెంట రాజన్న, సుబ్బరాయుడు, ప్రేమ్ కుమార్, సీమోను, తదితరులు పాల్గొన్నారు.